మీడియా టుడే
బుధవారం, ఏప్రిల్ 8, 2026

# ఐఎంఏ జగిత్యాల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం




**జగిత్యాల మీడియా టుడే-ఏప్రిల్ 7**

వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ఐఎంఏ జగిత్యాల ఆధ్వర్యంలో శ్రీ గాయత్రీ విశ్వకర్మ వృద్ధాశ్రమంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో రక్తపోటు, మధుమేహం, రక్తహీనత, గుండె సంబంధిత మరియు శ్వాసకోశ వ్యాధుల వంటి సాధారణ వృద్ధాప్య ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించబడినవి. మొత్తం 10 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా ఐఎంఏ జగిత్యాల అధ్యక్షుడు డా. జి. హేమంత్ గారు మాట్లాడుతూ, వృద్ధాశ్రమాలలో నియమితంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, వృద్ధుల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. అలాగే వృద్ధాశ్రమ నివాసులకు ఉచితంగా వైద్య సలహాలు మరియు మందులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఐఎంఏ జగిత్యాల గౌరవ కార్యదర్శి డా. ఎ. శ్రీనివాస రెడ్డి గారు వృద్ధుల పట్ల సానుభూతి, గౌరవంతో కూడిన సేవలు అవసరమని పేర్కొన్నారు. గౌరవ ఆర్థిక కార్యదర్శి డా. కె. సుధీర్ కుమార్ గారు ఈ కార్యక్రమాన్ని సమాజ సేవలో భాగంగా భావిస్తూ, ఇది ఒక అర్థవంతమైన ప్రయత్నమని తెలిపారు. ఈ శిబిరంలో వృద్ధాశ్రమంలోని నివాసులకు అవసరమైన మందులు, నిత్యావసర వస్తువులు మరియు పండ్లు పంపిణీ చేయబడినవి. ఈ కార్యక్రమం ఆనందకర వాతావరణంలో నిర్వహించబడింది. ప్రతి వ్యక్తి వయస్సుతో సంబంధం లేకుండా గౌరవం, సేవ మరియు కరుణ పొందాలి అనే ఐఎంఏ జగిత్యాల నమ్మకాన్ని ఈ కార్యక్రమం మరింత బలపరిచింది.

# వ్యాధులు లేకపోవడమేఆరోగ్యం కాదు

**శారీరక మానసిక సామాజిక పరిపూర్ణత ఉంటేనే ఆరోగ్యం**

**ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్**






**నేలకొండపల్లి ఏప్రిల్ 7 మీడియా టుడే**

ప్రపంచ ఆరోగ్య దినోత్స వాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేలకొండపల్లి. చెరువు మాదారం.వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో చెరువు మాదారం గ్రామంలో ప్రజా ఆరోగ్యము,పరిశు భ్రత , జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, బీపీ.వంటి అనేక ఆరోగ్య సమస్యలపై ర్యాలీ నిర్వహించారు,మానవ హారమును ఏర్పాటు చేసి అవగాహనను కల్పించారు.ఈ సందర్భంగాశ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని కేవలం వ్యాధులు లేకపోవడమే ఆరోగ్యం కాదు, శారీరక, మానసిక సామాజికంగాపరిపూర్ణ స్థితిలో ఉండటమే అసలైన ఆరోగ్యమని ఆయన చెప్పారు 70% ఆరోగ్య సమస్యలనుసరైన ఆహార నియమాలు ,యోగ.వ్యాయామము వంటి పద్ధతులు ద్వారా నియంత్రించుకో వచ్చునని చెప్పారు.పెరిగినసాంకేతిక ప్రగతి ద్వారా ఆరోగ్యం కోసం విజ్ఞానంతో కలిసి నిలబడదామ ని పిలుపునిచ్చారు.తరచుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలను చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించవచ్చునని చెప్పారు. చిన్నపిల్లలుముఖ్యంగాయువత జంక్ ఫుడ్, సిగరెటు. మందు గంజాయి. వంటి మత్తు పదార్థాలు,బెట్టింగ్ వంటి వ్యసనాల జోలికిదూరంగా ఉండటం ద్వారాఅనేక ఆరోగ్య సమస్యలను నివారించ వచ్చునని శ్రావణ్ కుమార్ చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సన, సి హెచ్ ఓ శాంతి రాణి , హెచ్ ఈ ఓ చంద్రశేఖర్, హెడ్ నర్సింగ్ అధికారి మార్తమ్మ , సూపర్వైజర్లు శ్రీలక్ష్మి,విజయ. ఆరోగ్య కార్యకర్తలు ఆశా సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేలకొండపల్లి తరపున జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాస్థాయి అవార్డులను పొందిన డాక్టర్ సన. హెచ్ ఇ ఓ వీరన్న లని ప్రత్యేకంగా అభినందించారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన డంప్ యార్డ్ జేఏసీ

**నాయకులు,మున్సిపల్ పాలకవర్గం- డంప్ యార్డ్ తరలింపునకు కృషి చేయాలని కోరిన నాయకులు.**

**-ఇప్పటికే ప్రణవ్ ద్వారా తన దృష్టికి వచ్చిందని వెల్లడి.- సానుకూలంగా స్పందించిన జిల్లా ఇంచార్జి మంత్రి.**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 07 :**

వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ద్వారా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని, ప్రజల ఆరోగ్యమే కాకుండా సారవంతమైన నేల కలిగిన హుజురాబాద్ ,సిర్సపల్లి ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుంటదని హుజురాబాద్ డంప్ యార్డ్ జేఏసీ నాయకులు, హుజురాబాద్ మున్సిపల్ పాలకవర్గం ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం రోజున సెక్రటేరియట్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చాంబర్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు, పాలకవర్గం,మున్సిపల్ పరిధిలోని నాయకులతో మంత్రిని కలిశారు.ఈ సందర్భంగా మంత్రికి వినతి పత్రం అందజేశారు.ఈ విషయమై ఇప్పటికే మున్సిపల్ పాలకవర్గం ఈ డంప్ యార్డును వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారని ఆ విషయాన్ని మంత్రికి వివరించారు.వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ వేరే చోటుకు తరలించాలని,ఈ ప్రాంత భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని సానుకూల ప్రకటన చేయాలని జేఏసి నాయకులు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి ఇప్పటికే ఈ విషయంపై ప్రణవ్ నా దృష్టికి తీసుకువచ్చాడని తప్పకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి కృషిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని ,కౌన్సిలర్లు, జె ఏ సి నాయకులు, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు,మున్సిపల్ పరిధి లోని నాయకులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిఎస్.బి.ఐవద్దచలివేంద్రాన్నిప్రారంభించినమేనేజర్ వినోద్



**నేలకొండపల్లి ఏప్రిల్ 7 మీడియా టుడే**

నేలకొండపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచ్ కార్యాలయం వద్ద మంగళవారం చలివేంద్రాన్ని బ్యాంకు మేనేజర్ వినోద్ ప్రారంభించారు.భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినమంచినీరు. మజ్జిగ. పంపిణీ కార్యక్రమాన్ని బ్యాంక్ మేనేజర్ వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ వినోద్ మాట్లాడుతూ నేలకొండపల్లి పట్ట ణానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి నిత్యం వివిధ రకాల పనుల మీద ప్రజలు వస్తుంటారని అలాంటివారికి మజ్జిగ. మంచినీళ్లు అందించటం మంచి కార్యక్రమనిఆయన చెప్పారు. భక్త రామదాసు సర్వీస్ సొసైటీ వారు ప్రతి సంవత్సరం వేసవికాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అర్శించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పచ్చ తిరుపతయ్య. కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా. కోశాధికారి దండా రవీంద్రబాబు. చలివేంద్రం క్యాంప్ చైర్మన్ బండారుపల్లి నాగేశ్వరరావు. మాజీ అధ్యక్షుడు గల్లా జగన్మోహన్రావు.వల్లం చెట్ల భాస్కరరావు.పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్. ఏటుకూరి వెంకట రామారావు.ఎలమంద్ది లెనిన్.ఈసీ సభ్యులు చావా గణపతరావు.కొడారు వెంకటాచారి. తెల్లగుర్ల లింగస్వామి.చెట్ల భాస్కర్ రెడ్డి.షేక్ ఖాసీం సాహెబ్.కందుల శ్రీనివాసరావు.తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన జగిత్యాల కాంగ్రెస్ నాయకులు



**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 7**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం రోజున రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని వారి వారి కార్యాలయాల లో కలిసి పుష్పగుచ్చం పుష్పగుచ్చం అందజేసిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగా రావుమాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి సేవాదళ్ అధ్యక్షులు ముఖేష్ ఖన్నా తదితరులు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**మాదకద్రవ్యాలు,గంజాయి లాంటి పదార్థాలను కనిపెట్టే**

**నాట్కోటిక్ డాగ్స్ చే తనిఖీలు**

**అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి.**

**సరైన పత్రాలు లేని 23 ద్విచక్ర వాహనాలు,15 లీటర్ల మద్యం స్వాధీనం**

**సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 07**

శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మంగళవారం రోజున ఉదయం సిరిసిల్ల పట్టణంలోని సిక్ వాడలో డీఎస్పీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు,నంబర్ ప్లేట్లు లేని 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అలాగే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న బోయిని శ్రీనివాస్, బల్విర్ సింగ్ చందర్ సింగ్లపై కేసులు నమోదు చేసి 14 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం (ావఅంవ శీట ావఎబతీఱఎ) కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు..ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు శ్రీకాంత్,ఉపేందర్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శాసన మండలిలో సిర్సపల్లి డంపింగ్ యార్డ్ సమస్యపై మాట్లాడిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 07 :**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం హుజూరాబాద్ పట్టణాన్ని ఆనుకుని ఉన్న సిర్సపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన డంపింగ్ యార్డ్ సమస్యపై ఇవాళ శాసనమండలిలో ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డంపింగ్ యార్డులో "వ్యర్థాలను " కాల్చడం వల్ల గాలిలోకి విడుదలయ్యే కాడ్మియం, క్రోమియం వంటి రసాయనాల వల్ల పెద్దలతో పాటు చిన్న పిల్లలు ప్రమాదకరమైన రోగాల బారినపడే అవకాశం ఉందన్నారు. సిర్సపల్లిలో డంపింగ్ యార్డ్ తో చుట్టుపక్కల గ్రామాలు కూడా కాలుష్యానికి గురై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైె అవకాశం ఉంది. భూగర్భ జలాలు తగ్గి కాలుష్యం పెరుగుతుంది, పంట పొలాల విలువ పడిపోయి రైతులు తీవ్రంగా నష్ట పోతారన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఈ ప్రతిపాదన ఎలా చేశారో తెలియదు,అక్కడి ప్రజలు, రైతులు, తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు, సిర్సపల్లిలో తలపెట్టిన డంపింగ్ యార్డు ఏర్పాటును విరమించుకోవాలని ప్రభుత్వాన్ని సభా వేదికగా కోరుతున్నానని అన్నారు.

# ఎస్ఎస్సిస్పాట్ మూల్యాంకన భత్యాలు పెంచాలి





**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 7**

జగిత్యాలఅర్బన్ మండలం లోని ధరూర్ మౌంట్ కార్మెల్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి స్పాట్ మూల్యాంకన కేంద్రం వద్ద టిటిజె ఏసి,ఎస్పిసి , జాక్టో రాష్ట్ర శాఖల పిలుపు మేరకు 2025 లో నిర్వహించిన ఎస్ఎస్సి మూల్యాంకనానికి సంబంధించిన రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని అక్టోబర్ 2024 లో నిర్వహించిన కుల గణన సర్వే కు సంబంధించిన రెమ్యునరేషన్ తక్షణమే చెల్లించాలని గత 7 సంవత్సరాలుగా ఎస్ ఎస్ సి స్పాట్ రెమ్యునరేషన్ పెంపు జరగలేదని, అదే సమయంలో 10వ తరగతి మూల్యాంకన బత్యం కనీసం 50 శాతం పెంచాలని ఈ సంవత్సరం లో నిర్వహిస్తున్న ఎస్ఎస్సి స్పాట్ మూల్యాంకనానికి సంబంధించిన రెమ్యునరేషన్ కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన చేపట్టిన ఉపాధ్యాయులు. అనంతరం జిల్లా విద్యాధికారి రాము కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బోయిని పెల్లి ఆనంద్ రావు, బైరం హరి కిరణ్, తిరుకోవెల్ శ్యాంసుందర్, యాల్ల అమర్నాథ్ రెడ్డి, గంగ నరసయ్య, తుంగూరి సురేష్, ఎన్నం రామరెడ్డి, బోగ రమేష్, భూమేష్ ,గుర్రం శ్రీనివాస్ గౌడ్, రామచంద్రం, గట్ల సంతోష్, జితేందర్ రెడ్డి, బన్న, విష్ణప్రసాద్, వేల్పుల స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-ఎమ్మెల్యే పాయం - రూ.29 లక్షలకుపైగా కళ్యాణలక్ష్మీ**

**-షాదీ ముభారఖ్ చెక్కుల పంపిణీ**




**కరకగూడెం,ఏప్రిల్07(మీడియా టుడే):**

పేద కుటుంబాలపై వివాహ భారం తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు "కళ్యాణలక్ష్మి–షాదీ ముభారఖ్" చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హాజరై మొత్తం 29 మంది అర్హులైన లబ్ధిదారులకు సుమారు రూ.29 లక్షల విలువైన సహాయక చెక్కులను మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఎమ్మెల్యే స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఆడబిడ్డల భవిష్యత్తు భద్రంగా ఉండేలా ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలని సూచించారు. అనంతరం కరకగూడెం మండలంలో వివిధ గ్రామాల్లో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పేద ప్రజలకు గృహ వసతి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి సొంత ఇల్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మరింత చేరువవుతున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దినేష్ కుమార్,మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ఎర్ర సురేష్, రాందాస్ నాయక్, జలగం క్రిష్ణ, పోలేబోయిన తిరుపతయ్య, నాగబండి వెంకటేశ్వర్లు, తొలెం నాగేశ్వరరావు,రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నబోనాలలో చిరుతపులి దాడి రైతుకు భారీ నష్టం

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే ఏప్రిల్ 07 :**



రాజన్న సిరిసిల్ల జిల్లా 10వ వార్డు పరిధిలోని చిన్నబోనాల ప్రాంతంలో దురదృష్టకర ఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి బోనాల ముత్యంరాజు అనే రైతుకు చెందిన సుమారు రూ.30 వేల విలువ గల దూడపై చిరుతపులి దాడి చేసి చంపింది.పశుపోషణపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతుకు పెద్ద నష్టంగా మారింది. బాధిత రైతుకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని స్థానికులు కోరుతున్నారు.దాడి సంఘటన చూసిన రైతులు పరిసర ప్రాంతాల రైతులు పశువుల కాపరులు, గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# భద్రాద్రి కొత్తగూడెం వైద్య సేవలకు రాష్ట్ర స్థాయి గౌరవం

**ఆరోగ్య వారోత్సవాల్లో టీవీవీపీ ఆసుపత్రుల సత్తా**

**డీసీహెచ్ఎస్ డా. రవి బాబు నేతృత్వంలో రికార్డు స్థాయి అవార్డులు**

**గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలకు గుర్తింపు.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్07(మీడియా టుడే):**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా ప్రకటించిన రాష్ట్ర స్థాయి అవార్డుల్లో గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం విశిష్ట స్థానం సంపాదించింది. జిల్లా డీసీహెచ్ఎస్ డా. జి రవి బాబు పరిధిలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు అత్యధిక అవార్డులు సాధించడం విశేషంగా నిలిచింది.గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, సమయోచిత వైద్య సేవలు అందించడంలో చూపిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శి క్రిస్టినా, కమిషనర్ ఫ్యామిలీ ఒ హెల్త్ సంగీత, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.అవార్డులు అందుకున్న వారిలో సిహెచ్సి పాల్వంచకు చెందిన డా. శైలేష్ కుమార్, ( సిఎఎస్ –ఆర్థో), డా. పి. రామ్ ప్రసాద్ (–అనస్తీషియా), భద్రాచలం ఏరియా హాస్పిటల్‌కు చెందిన డా. క్రపా విజయ్ (–పెడియాట్రిక్స్), నర్సింగ్ ఆఫీసర్ కృష్ణవేణి,సేవలలో ఎ. వెంకట రావు (98%), ల్యాబ్ సేవల విభాగంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ ఉన్నారు.మణుగూరు ఏరియా హాస్పిటల్ నుంచి నర్సింగ్ ఆఫీసర్ మానస, సీఎంఎస్ ఇంచార్జ్ ఫార్మాసిస్ట్ గ్రేడ్––× ఏ. శారధ అవార్డులు అందుకున్నారు. అదనంగా భద్రాచలం, ఎమణుగూరు,చర్ల ప్రాంతాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ ట్రైబల్ ఏరియా" విభాగంలో డీసీహెచ్ఎస్ డా. రవి బాబు, సూపరింటెండెంట్లు రామకృష్ణ, గౌరీప్రసాద్, సాయి వర్ధన్‌లతో కలిసి మూడు అవార్డులు అందుకున్నారు.ఇప్పటికే పలు సందర్భాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు పొందిన జిల్లా టీవీవీపీ ఆసుపత్రులు, ఈ అవార్డులతో మరోసారి గిరిజన ప్రజలకు అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను రుజువు చేశాయి.

# గీతంలో పీహెచ్‌డీ ప్రవేశాలు

**ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, ఫార్మసీ, హ్యుమానిటీస్, లాలో ఫుల్-టైమ్ కోర్సులు**

**పరిశ్రమ నిపుణులు, శాస్త్రవేత్తల కోసం ఎక్స్ ట్రామ్యూరల్ పీహెచ్.డీ. ప్రోగ్రామ్**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 7 :**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదు, బెంగళూరు, విశాఖపట్నంలో నెలకొని ఉన్న మూడు ప్రాంగణా లలో 2026–27 విద్యా సంవత్సరానికి గాను పీహెచ్.డీ. ప్రోగ్రామ్‌లలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోందని పరిశోధన, అభివృద్ధి డైరెక్టర్ ప్రొఫెసర్ రామగోపాల్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్ మెంట్, ఫార్మసీ, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, న్యాయశాస్త్రం (లా) వంటి విభిన్న విభాగాలలో ఫుల్–టైమ్ అభ్యర్థులకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పరిశ్రమ నిపుణులు, శాస్త్రవేత్తల కోసం రూపొందించిన ఎక్స్ ట్రామ్యూరల్ పీహెచ్.డీ. ప్రోగ్రామ్ ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మసీ విభాగాలలో అందుబాటులో ఉందని ఆయన తెలియజేశారు. సంబంధిత మాస్టర్స్ డిగ్రీ (కనీసం 55 శాతం మార్కులు), కనీసం 75 శాతం మార్కులతో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, లేదా ఎం.ఫిల్. అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేయడానికి అర్హులని ప్రొఫెసర్ రామగోపాల్ పేర్కొన్నారు. ఫలితాల కోసం ఎదురు చూస్తున్న చివరి ఏడాది పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గీతం రీసెర్చ్ అడ్మిషన్స్ టెస్ట్ (GReAT), దాని తరువాత జరిగే ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు. UGC-NET, CSIR-NET, GATE, GPAT, ICAR, or DBT-JRF వంటి చెల్లుబాటయ్యే జాతీయ స్థాయి పరీక్ష స్కోర్లు ఉన్న అభ్యర్థులకు రాత పరీక్ష నుంచి మినహాయింపు ఉంటుందని, వారిని నేరుగా ఇంటర్వ్యూకు పిలుస్తామని ఆయన వివరించారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ మే 11, 2026 అని ప్రొఫెసర్ రామగోపాల్ స్పష్టీకరించారు. ప్రవేశ పరీక్షలు మే 23న (ఆన్ లైన్ లో), మే 30న (ప్రత్యక్షంగా) జరుగుతాయని, ప్రోగ్రామ్ ఆగస్టు 24, 2026న ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ఫుల్–టైమ్ పీహెచ్.డీ. పరిశోధకులకు మూడు సంవత్సరాల వరకు నెలకు రూ.33 వేల ఫెలోషిప్ తో పాటు, అధునాతన పరిశోధనా సౌకర్యాలు, సహకారాలు, అకడమిక్ మద్దతును గీతం అందిస్తుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు గీతం అధికారిక పోర్టల్ https:/ /researchadmissions .gitam.edu లో దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ సూచించారు. ఇతర వివరాల కోసం 0891–2866411 ను సంప్రదించాలని, లేదా phdsupport @gitam.edu కు ఈ–మెయిల్ చేయాలన్నారు.

# రైతు వ్యతిరేక ప్రభుత్వంగా 'ప్రజా ప్రభుత్వం

**పంటల కొనుగోలులో కాంగ్రెస్ వైఫల్యం పై బీఆర్ఎస్ ధ్వజం**

**ధాన్యం క్వింటాకు రూ. 600, మొక్కజొన్నకు రూ. 900 నష్టపోతున్న రైతు**

**40 శాతం కోతలు పూర్తయినా తెరవని కొనుగోలు కేంద్రాలు**

**1000 ఎకరాలు సాగైన ప్రతి గ్రామంలో మొక్కజొన్న కేంద్రం ఏర్పాటు చేయాలి**

**హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం**

**మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య,లింగాల కమల్ రాజు**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని, పంటల కొనుగోలులో విఫలమై రైతులను నట్టేట ముంచుతోందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ,గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో పంట చేతికి రాకముందే కొనుగోలు కేంద్రాలు, బస్తాలు, నిధులు సిద్ధంగా ఉండేవని, కానీ నేడు మార్చి 15 నాటికే కేంద్రాలు తెరవాలని ఉన్నా, ఏప్రిల్ వచ్చినా కొనుగోలు ప్రక్రియ మొక్కుబడిగా సాగుతోందని సండ్ర మండిపడ్డారు. వరికి మద్దతు ధర రూ. 2,389 ఉంటే, కేంద్రాలు లేక రైతులు బయట రూ. 1,800 కే అమ్ముకుంటున్నారు. అంటే క్వింటాకు రూ. 600 నష్టం వాటిల్లుతోంది. మొక్కజొన్నకు రూ. 2,400 మద్దతు ధర ఉండగా రూ. 1,500 కే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల రైతు క్వింటాకు రూ. 900 నష్టపోతున్నాడు. స్థానిక ధాన్యాన్ని కొనేందుకు మిల్లర్లు సిండికేట్ అయ్యారని, సత్తుపల్లి వంటి ప్రాంతాలకు నెల్లూరు నుండి ధాన్యం వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన రూ. 500 బోనస్ ఊసేలేదని, ఇప్పటికే 40 శాతం ధాన్యం ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకున్నాక ప్రభుత్వం ఎవరికి బోనస్ ఇస్తుందని ప్రశ్నించారు. రైతు భరోసా, రైతు బీమాను ఈ ప్రభుత్వం ఎత్తేసిందని విమర్శించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ,పారిశ్రామికాభివృద్ధి పేరుతో రైతుల భూములు లాక్కుంటున్నారని, దీనిని అడ్డుకోవడానికి వెళు న్న మాజీ మంత్రి హరీష్ రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని లింగాల కమల్ రాజు తీవ్రంగా ఖండించారు. చింతకాని మండలంలో ఒక గ్రామంలోనే 50 వేల క్వింటాళ్ల దిగుబడి వస్తుంటే, ప్రభుత్వం కేవలం 22 వేల బస్తాలు మాత్రమే సరఫరా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులు రోడ్లపై పంటను ఆరబెట్టుకుని వర్షానికి తడిసిపోతుంటే జిల్లా మంత్రులు ఎందుకు సమీక్ష చేయడం లేదని ప్రశ్నించారు. పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామన్న హామీని ఐదేళ్లలో ఎప్పుడో అమలు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.1000 ఎకరాలకు పైగా సాగైన ప్రతి గ్రామంలో తక్షణమే మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, అవసరమైన గన్నీ బ్యాగులు, లారీలు, సిబ్బందిని వెంటనే కేటాయించాలని, మద్దతు ధరతో పాటు ప్రకటించిన రూ. 500 బోనస్‌ను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతాంగంతో కలిసి అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, వాచేపల్లి లక్ష్మారెడ్డి, కనగాల వెంకట్రావు, ఉద్యమకారులు పగడాల నరేందర్,నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్,ముత్యాల వెంకటప్పారావు, మంకెన్ రమేష్, బొడ్డు వెంకట రామారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వసతులు సద్వినియోగం చేసుకోవాలి

**టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి - కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వేములవాడలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ మీడియా టుడే : ఏప్రిల్ 07**

ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు, కిచెన్ లో ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఏ ఏ వంటకాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తమ కుటుంబంలో పిల్లలకు ఆహార పదార్థాలు ఎలా సిద్ధం చేస్తారో అలాగే ఇక్కడ విద్యార్థుల కోసం వండాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులం దరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

# విద్య, వైద్యం, మౌలిక వసతులపై కలెక్టర్ సమగ్ర తనిఖీలు

**అశ్వరావుపేటలో జిల్లా కలెక్టర్ అంకిత్ పర్యటన**

**అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు,ఏప్రిల్07(మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటించి పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రతిపాదిత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు వడ్డించనున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ నిర్వహణపై సమీక్షించారు. నిల్వ ఉంచిన బెల్లం, చింతపండు, కూరగాయల నాణ్యతపై సందేహాలు వ్యక్తం చేస్తూ ఎల్లప్పుడూ తాజా, పోషకాహారం మాత్రమే అందించాలని ఆదేశించారు. అలాగే 8, 9, 10వ తరగతి విద్యార్థులను కూడా ఆహార పరిశీలనలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వంటశాల నిర్వహణ, పరిశుభ్రతపై సమగ్రంగా పరిశీలించి మెనూ కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.

**రోగులతో ఆహార నాణ్యతపై ప్రశ్నలు... ఆసుపత్రి సేవలపై అసంతృప్తి..**

అశ్వరావుపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్, ఔట్ పేషెంట్ విభాగం, వార్డులు, ల్యాబ్, మందుల నిల్వ గదులను పరిశీలించి రోగులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, ఆరోగ్యశ్రీ సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికి సమయానికి అందేలా చూడాలని ఆదేశించారు. స్కానింగ్, ఎక్స్-రే సేవల్లో ఆలస్యం జరుగుతున్న విషయంపై వివరణ కోరుతూ రేడియాలజీ సిబ్బంది కొరతను గుర్తించారు.అనంతరం ఇన్ పేషెంట్ వార్డుల్లో రోగులకు అందించే ఆహారాన్ని పరిశీలించి,ఆహారం తయారు చేసే ప్రదేశాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతి రోగికి ఆహారం కోసం ఎంత నిధులు చెల్లిస్తున్నారని కాంట్రాక్టర్ను అడగగా 80 రూపాయలు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెల్లించే నిధులకు అనుగుణంగా నాణ్యమైన ఆహారం



లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.రోగులకు అందించాల్సిన పోషకాహారంలో అరటిపండ్లు, గుడ్లు కనిపించకపోవడాన్ని ప్రశ్నించారు.ఆహార నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ప్రభుత్వం కేటాయించే నిధులకు అనుగుణంగా పోషకాహారం అందించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు.

**పాఠశాల స్థల పరిశీలించిన కలక్టర్...పనులు త్వరగా ప్రారంభించాలని ఆదేశం.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని కలెక్టర్ అంకిత్ పరిశీలించి, స్థల విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, రాకపోక సౌకర్యాలు, మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి పనులను వేగంగా ప్రారంభించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కిషోర్, ఎంపీడీవో అప్పారావు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఆర్ఎంఓ మౌనిక, ప్రధానోపాధ్యాయురాలు సంగీతతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.


# పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ

**పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు ఉచితంగా కోడెల పంపిణీ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 07** : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల కోడెలను అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని, కోడెలను సంరక్షించి.. సాగు పనులకు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు మంగళవారం కోడెల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై రైతులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు ప్రభుత్వ విప్, కలెక్టర్ కు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి పత్రాలను అధికారులు తనిఖీ చేస్తుండగా, ప్రభుత్వ విప్, కలెక్టర్ పరిశీలించి.. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి కోడెను కట్టే సంస్కృతి వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాలలో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ పరిధిలో అధునాతన సౌకర్యాలతో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రూ.150 కోట్లతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కోడెలను రైతులు సంరక్షించాలని సూచించారు.



**అర్హులైన రైతులకు మాత్రమే పంపిణీ**

కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు ఆన్లైన్ లో దరఖాస్తులను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీ చేసిన తర్వాత రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాలకు చెందిన 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు అర్హులైన రైతులకు మాత్రమే పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అర్హులైన రైతులకు కోడెల పంపిణీ నిరంతరం చేస్తామని తెలిపారు.కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు. వాటిని ఎల్లప్పుడూ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. గోశాలలో కోడెల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటు న్నామని, గడ్డి, నీరు, అందిస్తున్నామని, దాదాపు 8 కూలర్లు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. అలాగే జిల్లా పశు వైద్యాధికారి, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన తోటపల్లి పంచాయతీ సభ్యులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 07**

బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామ పంచాయతీకి చెందిన 5 గురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు ముత్త బీరయ్య దయ్యాల ఐలవ్వ-ఐలయ్య, ఏనుగుల అనిత -అశోక్, నల్లగొండ రాములు, జనగం లక్ష్మి -- లక్ష్మయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ ఒగ్గ దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల ఐలేష్, పార్టీ నాయకులు బైర సంతోష్, గుంటి అంజి, గుంటి అశోక్, గుంటి ఓదెయ్య,ఒగ్గ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమేమహాభాగ్యంనేడుప్రపంచఆరోగ్య దినోత్సవం నిరంతర చైతన్య ర్యాలీ

**డాక్టర్ వి. నరేష్**



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 7 )**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గరిడేపల్లిప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో (ఆరోగ్య కోసం ఐక్యంగా విజ్ఞాన శాస్త్రం అండతో) అనే నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ ఆరోగ్యం అనేది మనం కొనుగోలు చేయలేని అతిపెద్ద ఆస్తి అని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజు ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకుందాం అన్నారు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం, మిత, సమతుల ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చు అని తెలిపారు. నిద్ర లేమి, మానసిక ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, ఆహారం నియమాలు పాటించక పోవడం వలన అనారోగ్యం బారిన పడే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఏమైనా అనారోగ్య సమస్యలు వస్తె మందులు వాడి జబ్బులను అదుపులో ఉంచుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో యం,ఎల్,హెచ్, పి, ఎస్, డాక్టర్ సంతోష్ కుమార్,డాక్టర్ సుష్మ,అశోక్,సి హెచ్ ఓ టీ .నరసింహ , హెల్త్ సూపర్వైజర్ ఎన్ .అంజయ్య గౌడ్, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజనులకు నాణ్యమైన హోమియో సేవలు అందించాలి

**- ఐటిడిఏ అదనపు వైద్యాధికారి డా. సైదులు**



**భద్రాచలం ,ఏప్రిల్ 07(మీడియా టుడే):**

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు గిరిజన ప్రాంతాల్లో హోమియోపతి వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని ఐటిడిఏ అదనపు వైద్యాధికారి డా. సైదులు సూచించారు.మంగళవారం ఏరియా ఆసుపత్రి హోమియోపతి ఆయుష్ విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుదూర గిరిజన గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు హోమియోపతి వైద్యంపై మంచి నమ్మకం ఉందని, అందుకే వారికి క్రమం తప్పకుండా నాణ్యమైన చికిత్స అందించి సరిపడా మందులు ఇవ్వాలని సూచించారు.రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి అనారోగ్య పరిస్థితులపై పూర్తి అవగాహన కల్పిస్తూ మందులు ఎలా వాడాలో స్పష్టంగా తెలియజేయాలని అన్నారు.రోగులవివరాలను రిజిస్టర్లో సక్రమంగా నమోదు చేయాలని ,వైద్యంపై విశ్వాసం పెంపొందించే విధంగా సేవలు అందించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలన్నారు.అనంతరం ఆయుష్ విభాగంలోని రికార్డులు, రిపోర్టులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు.

# మిల్లర్లు,దళారీల దోపిడీకి గురవుతున్న రైతులు

### కనిపించని ధాన్యం కొనుగోలు కేంద్రాలు - పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు




**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 7 )**

నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు ఎండనక వాననక రేయింబవుళ్ళు కష్టపడి పంట పండించి మిల్లర్ల దగ్గరకి దాన్యం అమ్ముకోవడం కోసం రైతులు వెళ్తే,ధాన్యం కొనుగోలు చేయకపోగా వారిని బిచ్చగాళ్ల కంటే హీనంగా హీనంగా చూస్తూ, ఇక్కడ నుండి వెళ్ళమని కసురుకుంటున్నారని, వారికి నచ్చిన విధంగా రోజుకో ధరను నిర్ణయిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారని, అయినా ఈ ప్రభుత్వానికి గానీ, ప్రభుత్వ అధికారులకు కానీ, ఏమీ పట్టనట్లుగా,చోద్యం చూస్తున్నారు తప్ప, రైతులకు అండగా నిలవడం లేదని ఇది చాలా దుర్మార్గం అని సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.ఈ రోజు గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామం లో జరిగిన సిపిఐ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఈ వేసంగి పంట చేతికి రావడానికి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, అనేక రకాల తెగులు వచ్చినాకూడా ఎప్పటికప్పుడు క్రిమిసంహారక మందులను తెచ్చుకొని తెగుళ్ల బారి నుండి పొలాలను కాపాడుకొని పంట పండించి అమ్ముకొనటానికి వస్తే మిల్లర్లు, దళారీలు దోపిడీ చేస్తున్నారే తప్ప గిట్టుబాటు ధర ఇవ్వటం లేదని ఆయన అన్నారు.మిల్లర్లు ఒకే ధాన్యాన్ని రోజుకో ధర నిర్ణయిస్తూ కొనుగోలు చేస్తుంటే ఈ అధికారులు కానీ ప్రభుత్వం గానీ అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని,రైతులు దోపిడీకి గురవుతున్నా కూడా,ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలోనే రైతులు గుర్తుకొస్తున్నారు తప్ప,ఎన్నికలలో రైతులతో ఓట్లు వేయించుకొని, ఆ తర్వాత రైతులను మర్చిపోవడం పరిపాటి మారిందదని ఆయన అన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం గాని రైతు ఏడ్చిన రాజ్యం గాని బాగుపడ్డ దాఖలాలు ఈ ప్రపంచంలో లేవని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలని ఆయన అన్నారు. తమది రైతు ప్రభుత్వం గా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఎప్పటికైనా కళ్ళు తెరిచి రైతులు దోపిడీకి గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ఆయన అన్నారు. ఇప్పటికే రైతులు దోపిడీ కి నిరసనగా రోడ్లమీదకి వచ్చి ధర్నాలు, రాస్తా రోకోలు చేస్తున్నారని, ఈ దోపిడీ ఇదే విదంగా ఉంటే రైతులు ప్రతి రోజు రోడ్లమీదకి వస్తారని ఇది ప్రభుత్వానికి తలనొప్పిగామారుతుందని ప్రభుత్వం ఇప్పటికైనా దీనిని గుర్తించి తగిన చర్యలు తీసుకొని రైతులను కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాళ్ల తిరుపయ్య,రైతు సంఘం నాయకులు మెండే వెంకటేశ్వర్లు, కట్ట నరసింహారావు, పోకల నరసింహారావు, గోధుముల ఈశ్వర చారి,షేక్ నబిసాహెబ్, గోధుమల వెంకటేశ్వర్లు, అచ్చయ్య,షేక్ పీరిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిబాపూలే ఐడియాలజీ సొసైటీ ఆధ్వర్యంలో దశమ వార్షికోత్సవ కరపత్ర ఆవిష్కరణ

**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**

ఏప్రిల్ 7 న ఉదయం మహాత్మా జ్యోతిబా పూలే అండ్ డా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవం, మరియు మహనీయుల విగ్రహాలు ప్రతిష్ట జరుపుకొని పది వసంతాలైన సందర్భంగా దశమ వార్శికొత్స వము జరుపుకోవాలని ఆశిస్తూ ఖమ్మంనగరంలోఆర్అండ్ బి గేస్ట్ హౌస్ పూలేప్రాంగణంలో ఘనంగా జరుపు కోవాలని ఆశిస్తున్నాం.ఈ సందర్భంగా “మహాత్మా జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ “ఆధ్వర్యంలో దశమవార్శికోత్సవకరపత్రావిష్కరణ కార్యక్రమం ఉదయంసొసైటీ వ్యవస్థపాక అధ్యక్షులు పెళ్ళూరి విజయ కుమార్ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి వెంకటా చారీ రాజ్యాంగ పరి రక్షణ సమితి వ్యస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ,గోరు బంజారా టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్, మల్లెల లక్ష్మి పతి పుల్లారావు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాఖం శ్యామ్ డా.శోభన్ భాస్కర్ రమేష్ దాసరి శ్రీని వాస్ తదితరులు పాల్గొని




కర పత్రావిష్కర్ణ జరుపుకోవటం జరిగింది, కావునా పూలే –అంబేద్కరిస్టులు అభ్యుదయ వాదులు బహుజన కులాల నాయకులు బహుజన యువకులు విద్యార్థులఅందరూ అధిక సంఖ్యలో పాల్గొని పూలే అంబేద్కరిజాన్ని ప్రజలోకి తీసుకెలాలని పిలుపునిచ్చారు

# పటాన్‌చెరు నియోజకవర్గంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 7 :**

పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తన నివాసంలో స్వయంగా అందజేశారు. మొత్తం 18 మంది లబ్ధిదారులకు రూ. 7,29,000 మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అవసరమైన కుటుంబాలకు, ముఖ్యంగా వైద్య అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సహాయం చేరేలా కృషి చేస్తామని, ప్రజల సంక్షేమం తమకు ముఖ్యమని ఆయన హామీ ఇచ్చారు. లబ్ధిదారులు తమకు అందిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుధారాణి, అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, బీరంగూడ ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, సుల్తాన్ పూర్ మాజీ ఎంపిటిసి, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు ఉన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి -ఆసుపత్రిలో మందుల నిల్వలు సమృద్ధిగా ఉంచాలి

### -ఖమ్మం వెంకటేశ్వర్ నగర్ అర్బన్ పి.హెచ్.సి. ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, స్థానిక వెంకటేశ్వర నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్, మెడికల్ వార్డ్, టాయిలెట్లు, శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆసుపత్రిలో అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి రిజిస్టర్లన్నింటినీ స్వయంగా పరిశీలించి, రోగులకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ పరీక్షలు, డయాగ్నస్టిక్ హబ్ సేవల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని పరీక్షల రిపోర్ట్ లను వీలైనంత త్వరగా రోగులకు అందించాలని ఆదేశించారు.రోగులకు సమయానికి సరైన చికిత్స అందించడంతో పాటు అవసరమైన అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.జిల్లాలోని ప్రతి పి.హెచ్.సి., అర్బన్ పి.హెచ్.సి. లలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది వివరాలను సమగ్రంగా సమర్పించాలని, ప్రతి కేంద్రంలో



మంజూరు చేసిన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీల వివరాలను స్పష్టంగా తెలియజేయాలని, ఈ నివేదిక ఆధారంగా జిల్లాలో సిబ్బంది ఎక్కడ తక్కువగా ఉన్నారో గుర్తించి తక్షణమే సరి చేయడానికి అవకాశం ఉంటుందని, డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న సిబ్బంది సంఖ్యను కూడా ఖచ్చితంగా ధృవీకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఏఓ డాక్టర్ మోత్యను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్యాధికారిణి ఐ. దేవి శ్రీ, నర్సింగ్ అధికారిణి సయ్యద్ షమీమ్, ఫార్మసిస్ట్ ఎస్.కే. ముదస్సర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు నుంచి హైకోర్ట్ వరకు ప్రతిభ చాటిన యువ న్యాయవాది

### - రంగారెడ్డి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నిక.

### - గిరిజన మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన శ్రీవాణి.

**మణుగూరు,ఏప్రిల్ 07(మీడియా టుడే):**





మణుగూరు ప్రాంతానికి చెందిన ఆదివాసీ మహిళా న్యాయవాది పూనెం శ్రీవాణి రంగారెడ్డి జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. అత్యధిక మెజారిటీ ఓట్లతో విజయం సాధించడం ఆమె ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. న్యాయవాదిగా వృత్తి ప్రారంభించి కేవలం నాలుగు సంవత్సరాల వ్యవధిలోనే ఈ స్థాయి విజయాన్ని సాధించడం విశేషమని తోటి న్యాయవాదులు ప్రశంసించారు. హైకోర్ట్ కేసులు వాదిస్తూ తన ప్రతిభను చాటిన శ్రీవాణి, గిరిజన సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని న్యాయవాద మహిళలు అభినందించారు.మారుమూల గిరిజన ప్రాంతమైన మణుగూరు నుంచి ఎదిగి న్యాయరంగంలో గుర్తింపు పొందడం స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు.ఆమె తండ్రి పూనెం కాంతరావు సింగరేణి ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్–2లో ఈపీ ఆపరేటర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు. కుటుంబం నుంచి వచ్చిన ప్రోత్సాహంతో శ్రీవాణి న్యాయవాదిగా ఎదిగి ఈ విజయాన్ని సాధించడం గర్వకారణంగా నిలిచింది.శ్రీవాణి సాధించిన ఈ విజయం గిరిజన మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, న్యాయరంగంలో ముందుకు రావాలనుకునే యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది.

# కరీంనగర్‌లో పదో తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

### -అశ్విని తానాజీ వాకడే



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 07 :**

కరీంనగర్లో మంగళవారం పలు 10వ తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం తనిఖీ చేశారు. తిరుమల్ నగర్ లోని తెలంగాణ మైనారిటీ బాలికల స్కూలు 2 , కోతి రాంపూర్ లోని సవరన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విద్యార్థుల హాజరు అంశాలపైవిధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మంకమ్మ తోట ఎస్ ఆర్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ సంయుక్తంగా ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 07 :

కరీంనగర్ లో మంకమ్మ తోటలోని ఎస్ ఆర్ దంత వైద్య శాల లో డాక్టర్ వైష్ణవి రెడ్డి చే (పెట్రోల్ బంక్ పక్కన) 10.04.2026 రోజున ఉదయం 11 గంటల నుండి 2.00 గంటల వరకు దంతాలకు (డెంటల్ ) సంబంధించి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ మంకమ్మతోట అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. కావున దంతాల సమస్య ఉన్న వారు తప్పనిసరిగా ఇట్టి మెడికల్ క్యాంపు కు హాజరు కావాలని, వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు.

# కందికట్కూరు ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నియామకం



**ఇల్లంతకుంట మండలం , రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 07**

కందికట్కూరు ఉప మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహణ కోసం వివిధ గ్రామాల నుండి వచ్చిన సభ్యుల సమావేశం లో ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు కాసుపాక కిషన్, చల్లసాగర్ పాల్గొన్నారు. ఈ నిర్వహణ సమావేశం లో ఉప మండలంలోని ఎనిమిది గ్రామాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హిందూ సమ్మేళనం నిర్వహణ నిమిత్తం హిందూ సమ్మేళన నిర్వహణ సమితిని ఏర్పాటు చేశారు. కందికట్కూరు ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులుగా కందికట్కూరు గ్రామానికి చెందిన వటకూరి నరేందర్ , వల్లంపట్ల గ్రామానికి చెందిన కట్ట శ్రీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి హిందూ సమ్మేళన సమితి ఉపాధ్యక్షులను, కార్యదర్శులను, కోశాధికారిని, కార్యవర్గ సభ్యులను నియామకం చేశారు.హిందూ సమ్మేళన కార్యక్రమం ఈ నెల 19 తేదీ ఆదివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు శేషాద్రి గార్డెన్ దగ్గరలో ఉన్న స్థలం లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పాల్గొన్నారు

# నిత్యవసర సరుకులు అందజేత



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 7:**
రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల జగదీశ్వర్-శ్వేతలు తమ పెండ్లిరోజు సందర్భంగా బియ్యం, పప్పు, నూనె, కూరగాయలు వంటి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా కడకుంట్ల జగదీశ్వర్ మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడం సంతృప్తిగా ఉందన్నారు. దాతలు స్పందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ రమేష్, మోహన్ రావు, సుధాకర్, పాత్రికేయులు వాసరి రవి, చింతకుంట సాయికుమార్, కళ్లెం శ్రీనివాస్, ఇమ్మడి విజయ్ కుమార్, యాచమనేని కిరణ్ బాబు, పడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి 13వ వార్డులో సీసీ రోడ్ పనులు ప్రారంభం



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 07**
కల్వకుర్తి మున్సిపాలిటీ లోని 13వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్ పనులను మంగళవారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ,,కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డిప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్ లు బోడ నర్సింహా, రాజేష్ కుమార్, గణేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు హోటల్ శ్రీను,ఏయాఖాన్, దామోదర్ గౌడ్,పడకంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో మెగా హెల్త్ మెగా కంటి శస్త్ర చికిత్స శిబిరం : సర్పంచ్; దున్న శ్రీనివాస్

**నడిగూడెం, ఏప్రిల్ 7 ( మీడియా టుడే)-:**



మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్ స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ మరియు యశోద హాస్పిటల్ మలక్ పేట ఆధ్వర్యంలో తేదీ 11-4-2026 శనివారం నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న మెగా హెల్త్ ఉ జుఎవ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దున్నా శ్రీనివాస్,చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ లు మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ హెల్త్ క్యాంపులో అన్నీ రకాల విభాగాల డాక్టర్స్ అందుబాటులో ఉంటారని,పరీక్షలు బీపీ,షుగర్,ఈసీజీ,2ఞ ఏకో,కంటి పరీక్షలు నిర్వహించి,క్యాటరక్ట్ ఉన్నవారికి గుర్తించి.సర్జరీ కావాల్సిన వారికి సూర్యాపేట లయన్స్ హాస్పిటల్ కు బస్సు లో అదే రోజూ తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తారని నిర్వహకులు తెలిపారు. ఈ క్యాంపులో సుమారు 4000 రూపాయల విలువ గల పరీక్షలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు గ్రామ సర్పంచ్ చరవాణి 90109 41994,ఉప సర్పంచ్ చరవాణి 9705052900 ద్వారా పేర్లు నమోదు చేసుకోగలరని తెలిపారు.

## విజయ మృతి బాధాకరం

**నడిగూడెం, ఏప్రిల్ 7 ( మీడియా టుడే)-:**



నడిగూడెం మండలం రత్నవరం గ్రామ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కన్నెబోయిన సైదయ్య సతీమణి సిపిఎం నాయకురాలు విజయ గారు అకాల మరణం చాలా బాధాకరం వారి భౌతిక శరీరం పై పూల దండ వేసి శ్రద్ధాంజలి ఘటించిన జూవీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి గారు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యు లు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మునగాల మండల పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు,పార్టీ సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు , మాజీ సర్పంచులు కన్నెబోయిన శ్రీనివాసరావు, పసుపులేటి విజయవర్ధన్ రామిని విజయవర్ధన్ రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మిట్ట గడుపుల ముత్యాలు, పార్టీ సీనియర్ నాయకులు పార్టీ మండల కమిటీ సభ్యు లు ఏనుగుల వీరాంజనేయులు, వీరబోయిన వెంకన్న కలకోవా గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, కృష్ణారెడ్డి, షేక్ మస్తాన్, కేశ గాని భద్రయ్య , పాల్గొన్నారు

# కందికట్కూరు ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నియామకం



**ఇల్లంతకుంట మండలం , రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 07 :**
కందికట్కూరు ఉప మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహణ కోసం వివిధ గ్రామాల నుండి వచ్చిన సభ్యుల సమావేశం లో ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు కాసుపాక కిషన్, చల్లసాగర్ పాల్గొన్నారు. ఈ నిర్వహణ సమావేశం లో ఉప మండలంలోని ఎనిమిది గ్రామాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హిందూ సమ్మేళనం నిర్వహణ నిమిత్తం హిందూ సమ్మేళన నిర్వహణ సమితిని ఏర్పాటు చేశారు. కందికట్కూరు ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులుగా కందికట్కూరు గ్రామానికి చెందిన వటకూరి నరేందర్ , వల్లంపట్ల గ్రామానికి చెందిన కట్ట శ్రీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి హిందూ సమ్మేళన సమితి ఉపాధ్యక్షులను, కార్యదర్శులను, కోశాధికారిని, కార్యవర్గ సభ్యులను నియామకం చేశారు.హిందూ సమ్మేళన కార్యక్రమం ఈ నెల 19 తేదీ ఆదివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు శేషాద్రి గార్డెన్ దగ్గరలో ఉన్న స్థలం లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పాల్గొన్నారు

# విద్యుత్ అధికారులు" రైతు పొలం బాట " కార్యక్రమం

## రైతులకు చేరువ - సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 07**
విద్యుత్ అధికారులు నేరుగా రైతుల పంట పొలాలకు వెళ్లి వారితో మమేకమై వారి విద్యుత్ సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే " రైతు పొలం బాట " కార్యక్రమం అని రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి పేర్కొన్నారు . మంగళవారం రాజన్న సిరిసిల్లలోని వివిధ ప్రాంతాలలో రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి సిరిసిల్ల టౌన్ 2 సెక్షన్ లోని సిబ్బంది తో కలసి పెద్దూరు గ్రామంలో రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు పొలాల వద్ద ఉన్న రైతులతో మాట్లాడి వారికి విద్యుత్ పట్ల అవగాహన కల్పించి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. రైతు , గృహ, వ్యాపార వేత్తలకు పరిశ్రమలకు కొత్త సర్వీసుల మంజూరు కొరకు అవినీతిరహిత పారదర్శకంగా ఏకీకృత సర్వీస్ లైన్ చార్జీల (ఖూాజ) యు ఎస్ ఎల్ సి విధానాన్ని తీసుకు వచ్చామని తెలిపారు . రైతులకు మరింత లాభం చేకురెల ఉదాహరణకి ఒకరైతు కి 5ఎజూ (3.73 ఎఽ) కు ఒక కిలోవాట్ కు కేవలం రూపాయలు 1000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని అన్నారు (ఓ ఆర్సీ వసులు అవసరం లేదు) కొత్త సర్వీసుల ధరఖాస్తు కొరకు మీ సమీపంలోని మీ-సేవలో కాని, టీజీఎన్పీడీసియల్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోగలరని కోరారు . విద్యుత్ సేవలు ఇప్పుడు మీ సేవ కేంద్రాల్లో - ప్రజలకు సులువైన పద్ధతి : కొత్త విద్యుత్ కనెక్షన్ మంజూరు, వినియోగదారుల పేరు మార్పు, విద్యుత్ బిల్లుల చెల్లింపు వంటి సేవలను ఇప్పటి నుంచి ఏ మీ- సేవ కేంద్రంలో అయినా సునాయాసంగా పొందవచ్చని తెలిపారు . పవర్ లూమ్స్ యజమానులకు, ఇప్పటివరకు అమలులో ఉన్న క్యాటగిరి--×××  బిల్లింగ్‌ను సవరించి, క్యాటగిరి VA




క్రింద బిల్లులను ఇప్పటి వరకు 51 బిల్లులను సవరించి అందజేసినట్లు వెల్లడించారు క్షేత్రస్థాయిలో ప్రమాదకరంగా ఉన్న లూజ్ లైన్లు, వంగిన స్థంబాలు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్లు వంటి సమస్యలను ప్రాధాన్యం గా గుర్తించి తక్షణమే సరిచేస్తున్నామని రైతులకు హామీ ఇచ్చారు .వేములవాడ చందుర్తి సెక్షన్ లో , గంభీరావ్ పేట మండలం మల్లారెడ్డి పేట గ్రామంలో , బోయినపల్లి గ్రామంలో , వేములవాడ పట్టణంలో రైతు పొలం బాట కార్యక్ర మాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడతూ వినియోగ దారులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా విద్యుత్ పనులు చేయకూడదని, ఏ సమస్య ఉన్నా వెంటనే విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ వినియోగ దారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడం తమ ప్రధాన కర్తవ్యమని, ఆ దిశగా ఎన్పీడీసీఎల్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

## ప్రభుత్వ ఆసుపత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జె. రాజసుధ




**నేలకొండపల్లి ఏప్రిల్7 మీడియా టుడే**
ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జె రాజసుధ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కూసుమంచి రోడ్ లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెల్త్ అండ్ హైజిన్ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వరల్డ్ హెల్త్ డే 2026 వ సంవత్సరం థీమ్ ఐన "టుగెదర్ ఫర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్" గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సినఆవశ్యకతను వివరించారు.విద్యార్థి దశ నుంచే విద్యార్థులు మానసిక ఆరోగ్యంతో పాటుశారీరక ఆరోగ్యం కోసం క్రీడలు ఆడాలన్నారు. ఈ దశలోనే విద్యార్థులు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ పరంజ్యోతి, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ఐక్యూఎసి సమన్వయకర్త డాక్టర్ ఎస్ రమేష్, హెల్త్ అండ్ హైజీన్ సమన్వయకర్త డాక్టర్ జి శ్రీనివాస్ కుమార్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పక్కాభవనాల నిర్మాణాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, ఏప్రిల్ 7 (మీడియా టుడే)-:**
ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాల నిర్మాణానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న ఎస్సీ బాలుర హాస్టల్ కు పక్కా భవనము మంజూరు కావడంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హాస్టల్ భవన నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన చోట పక్కాభవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు.వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, జిపిఓ కోటయ్య,వార్డు సభ్యులు నాగవరపు సరస్వతి రాము ఉన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ షెటర్ల కేటాయింపులో అక్రమాలపై వినతి పత్రం

### మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్



**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 7**
అన్నపూర్ణ చౌరస్తాలో గల ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన 3 షెటర్లను ఎస్సీ వర్గాలకు కాకుండా బిసి వర్గాలకు కేటాయించిన అంశంపై స్థానిక ఎస్సీ సంఘాల ప్రతినిధులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు ఎస్సీ కార్పొరేషన్ ఈడి కిషోర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఆస్తులు, వనరులు ముఖ్యంగా ఎస్సీ వర్గాల అభివృద్ధి కోసం కేటాయించబడినవని, వాటిని ఇతర వర్గాలకు కేటాయించడం అన్యాయమని వారు పేర్కొన్నారు.అర్హత కలిగిన ఎస్సీ లబ్ధిదారులకు షెటర్లను కేటాయించాలని, ఇప్పటికే జరిగిన కేటాయింపులను రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడి కిషోర్ సమస్యను పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు మద్దెల నారాయణ, జావ్వాజీ శంకర్, తకల్ల దేవయ్య, విజయ్ రతన్, చంద్ర శేఖర్,ఎస్సీ సంఘాల నాయకులు, బాధితులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వేసవి ఎండల్లో మజ్జిగ పంపిణీ

- మజ్జిగ పంపిణీతో కీ.శే. ఉటుకూరి వెంకటేష్ గౌడ్ జయంతి నిర్వహణ

-- వెంకటేష్ గౌడ్ జయంతి సందర్భంగా స్థానికులకు ఉపశమనం కలిగించిన సేవా కార్యక్రమం

- వేసవి ఎండల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యంపై దృష్టి



**ఉప్పల్, ఏప్రిల్ 7 (మీడియా టుడే ప్రతినిధి):**
కీ.శే. ఉటుకూరి వెంకటేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, వేసవికాలంలో తీవ్ర ఎండల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో చల్లని మజ్జిగను పంపిణీ చేయడం జరిగింది.ఈ సేవా కార్యక్రమానికి స్థానిక ప్రజలు మంచి స్పందన వ్యక్తం చేశారు. ఎండల కారణంగా ఇబ్బందులు పడుతున్న వారికి ఈ మజ్జిగ పంపిణీ ఉపశమనం కలిగించింది. కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులను స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కీ.శే. వెంకటేష్ గౌడ్ కుమారులు వూటుకూరి రాజేష్ గౌడ్, సాయి, రాకేష్, సందీప్, మణికంఠ, భవిష్, అకీల్, శివ తేజ పాల్గొన్నారు.

# నాచారంలో చలివేంద్రం ప్రారంభం

**రాగిరి జ్యోతి మోహన్ రెడ్డి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు**



**ఉప్పల్, ఏప్రిల్ 07(మీడియా టుడే ప్రతినిధి)**
హెచ్ఎంటి నగర్ ప్రధాన రహదారి బస్సు కూడలి వద్ద రాగిరి జ్యోతి మోహన్ రెడ్డి సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. సంస్థ ఛైర్మన్ రాగిరి మోహన్ రెడ్డి, అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పవన్ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథులుగా భాజపా మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్పారెడ్డి, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీనివాస్, కే. నవీన్ కుమార్, మల్లెల నర్సింగ్ రావు, బెక్కరి రవీందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, పంపాలా అనిత పద్మారెడ్డి, అభిషేక్ గౌడ్, విరూపాక్ష నవీన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, పాదం వెంకటేష్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, బాలు, భాస్కర్, కిషోర్, వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు స్థానికులు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేసవి కాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడనుంది.

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**షీ టీమ్స్,ఏ హెచ్ టి యూ కార్యాలయాల్ని సందర్శించిన ఎస్పీ.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్07(మీడియా టుడే):**
మంగళవారం చుంచుపల్లిలోని షీ టీమ్స్,ఏ హెచ్ టి యూ కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు.ముందుగా కార్యాలయ పరిసరాలను పరిశీలించారు.మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, బ్లాక్మెయిలింగ్, ఇతర ఇబ్బందులు ఎదుర్కునే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యలని తెలియజేసుకోవచ్చని అన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి పిలిచి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు .బాలికలకు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్స్ ను సంప్రదించాలని తెలియజేసారు.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో ,రైల్వేస్టేషన్,బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధిస్తూ మహిళలకు అండగా నిలవాలని సూచించారు.మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టిచాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా ఏ హెచ్ టి యూ సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు.ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో నిరంతరం సంచరిస్తూ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్,షీ టీం ఏఎస్సై నాగయ్య,షీ టీం సభ్యులు మల్లికాంబ,రాంబాబులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ట్రాఫిక్ పోలీసుల రీజోయిండర్

**"బాలింతను బలిగొన్న ఐపీఎల్ మ్యాచ్" వార్తలో వాస్తవం లేదని స్పష్టం**

**గంటన్నర ట్రాఫిక్ అంతరాయం అన్న వార్త అవాస్తవం - అంబులెన్స్‌కు ఫ్రీగా మార్గం కల్పించామని వెల్లడి**



**ఉప్పల్, ఏప్రిల్ 7(మీడియా టుడే ప్రతినిధి)**
ఉప్పల్ జంక్షన్ వద్ద ఐపీఎల్ మ్యాచ్ కారణంగా గంటన్నర పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి అంబులెన్స్ చిక్కుకుపోయిందన్న వార్తను ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు ఖండించారు. ఈ వార్తలో ఎలాంటి వాస్తవం లేదని రీజోయిండర్ ద్వారా స్పష్టం చేశారు. బాలింత శ్రీమతి బిష్ణను తీసుకువెళుతున్న అంబులెన్స్ (టి ఎస్ 07 యూ కె 1347) సాయంత్రం 6:30 గంటలకు బిబినగర్ ఎయిమ్స్ నుండి బయలుదేరి, రాత్రి 7:28 గంటలకు ఉప్పల్ ఎక్స్ రోడ్స్‌కు చేరుకుంది. ఐపీఎల్ బందోబస్తులో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది సర్వే ఆఫ్ ఇండియా జంక్షన్ వద్ద అంబులెన్స్‌ను గుర్తించి వెంటనే తదుపరి పాయింట్‌ను అప్రమత్తం చేశారు. డ్రైవర్ భాను చందర్ రెడ్డికి హబ్సిగూడ వైపు నుంచి ఎదురుగా ప్రత్యేక మార్గం కల్పించి, అంబులెన్స్‌ను ఎలాంటి అంతరాయం లేకుండా ముందుకు పంపించారు. ఈ క్రమంలో రాత్రి 7:49 గంటలకు ఏక్ మినార్ జంక్షన్‌కు చేరుకుని నగర వైపు ప్రయాణం కొనసాగింది.ఇక ఇదే సమయంలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ముగియడంతో సుమారు 25 వేల మంది ప్రేక్షకులు బయటకు రావడం ప్రారంభించారు. ముఖ్యంగా ఏక్ మినార్ జంక్షన్ వద్ద పాదచారులు రోడ్డు దాటడం వల్ల కొంతసేపు ట్రాఫిక్ నెమ్మదించినప్పటికీ, ఎక్కడా భారీ అంతరాయం ఏర్పడలేదని పోలీసులు తెలిపారు. స్టేడియానికి కేవలం రెండు రహదారులు మాత్రమే ఉండటంతో, సీనియర్ అధికారుల పర్యవేక్షణలో సీసీటీవీ, డ్రోన్ సాయంతో ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించామని వివరించారు. భారీ వాహనాలను ముందుగానే మళ్లించడంతో పాటు ప్రజలకు ట్రాఫిక్ సూచనలు కూడా జారీ చేసినట్లు పేర్కొన్నారు.గంటన్నర పాటు వాహనాలు నిలిచిపోయాయని వచ్చిన వార్త పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. అదే సమయంలో వరంగల్ నుంచి వచ్చిన మరో రెండు అంబులెన్సులు కేవలం 12 నిమిషాల్లో స్టేడియం ప్రాంతాన్ని దాటి వెళ్లినట్లు వెల్లడించారు. అంబులెన్స్ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయిందని, పోలీసులు స్పందించలేదన్న ఆరోపణలు నిరాధారమని పేర్కొన్నారు. భవిష్యత్తులో అత్యవసర వాహనాలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించేలా మరింత చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.ఈ సందర్భంగా అంబులెన్స్ డ్రైవర్ భాను చందర్ రెడ్డి మాట్లాడుతూ, "ట్రాఫిక్ పోలీసులు సమయానికి స్పందించి నాకు ప్రత్యేక మార్గం కల్పించారు. ఎక్కడా పెద్దగా ఇబ్బంది కలగలేదు. నేను నిరంతరంగా ప్రయాణం కొనసాగించగలిగాను. పోలీసులు సహకారం వల్ల అంబులెన్స్ త్వరగా గమ్యస్థానానికి చేరింది" అని తెలిపారు.

# ఈనెల 13న భద్రాచలంలో సామూహిక అఖిలపక్ష సమావేశం

**-టి జి ఓ అసోసియేషన్ ఖమ్మం జిల్లా**



**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**
నెల 13 వ తేదీన భద్రాచలంలో ఉదయం 9 గంటల నుండి టీజీజాక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యములో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి 5 పంచాయతీలను ఆ రాములు వారికి దానంగా ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ-రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా ఒక రోజు ఉమ్మడి రాజకీయ అఖిల పక్షాల పార్టీలు మరియు ఉమ్మడిఖమ్మం జిల్లా ఉద్యోగ జేఏసీ ,ప్రజా సంఘాలు , సకలజనులు భాగస్వామ్య తో సామూహిక అఖిల పక్ష సమావేశమును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఉన్న అన్నీ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు. అదే విధంగా రాష్ట్ర టీజీజాక్ రాష్ట్ర చైర్మన్ మారం జగదీష్ మరియు రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మరియు అగ్ర నాయకులు పాల్గొంటున్నారు. కనుక టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్స్ పోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులు మరియు టీజీవో మహిళ అధ్యక్ష కార్యదర్శి వారి కార్యవర్గ సభ్యులు టీజీవో హౌస్ బిల్డింగ్స్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా గెజిటెడ్ అధికారుల అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

# న్యాయం చేయమంటే దాడులు చేస్తున్నారు

**సరిహద్దు రైతులు,పెద్దమనుషులు దౌర్జన్యం**

**పంచాయతీకి అని పిలిచి దాడి చేశారు - బాధితుడు నెల్లూరి రామ కృష్ణ ఆవేదన**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : నేలకొండపల్లి మండలంలో గల రాజేశ్వరపురం గ్రామానికి చెందిన నెల్లూరీ రామకృష్ణ – వాణి దంపతులకు సంబంధించి రాజేశ్వరపురం రెవిన్యూ గ్రామంలో 346 సర్వే నంబర్ నందు 5 ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూమి కలదు. ఇఖ్వ: 30 డిసెంబర్ 2025న ఎడి ఖమ్మం 346, 347, 378, 379 సర్వే నెంబర్లకు సంబంధించి సర్వే నిర్వహించి ఉమ్మడి సరిహద్దు రాయినీ సర్వే ద్వారా పాతించారు. మరుసటి రోజు అనగా 31 డిసెంబర్ 2025న పై సర్వే నంబర్లలో గల 378, 379 సర్వే నెంబర్లకు చెందిన రైతులు సర్వే చేసి పాతిన ఉమ్మడి సరిహద్దు రాయిని అక్రమంగా తొలగించారు. దీనిపైన నేను అనగా నెల్లూరి వాణి ఈ సమస్యపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ నందు అక్రమంగా రాయి పీకిన నలుగురిపై ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపైన పోలీసులు విచారణ చేసి ది. మార్చ్ 26/2026న ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేశారు. అక్రమంగా పీకిన సరిహద్దు రాయిని మళ్లీ ఏర్పాటు చేయించాల్సిందిగా పోలీసు వారిని కోరగా పోలీస్ శాఖకు సంబంధం లేదు రెవిన్యూ వారిని సంప్రదించాలని సూచించారు. ఏప్రిల్ 06.2026 రోజున నేలకొండపల్లి ఎస్సై సంతోష్ మా సరిహద్దు రాయి సమస్యను పరిష్కరిస్తానని తెలిపి చేను వద్దకు ఇద్దరు పెద్దమనుషులను తీసుకొని రమ్మన్నారు. అక్కడకు వెళ్లిన తర్వాత ఎడి ఖమ్మం నిర్వహించిన సర్వేకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలానికి చెందిన డొంక ప్రదేశాన్ని ఆక్రమించుకున్న రైతుకు మేలు జరిగేలా.. నాకు అన్యాయం చేసేలా.. నా వ్యవసాయ భూములోనే గల పొలం స్థలాన్ని దారికి ఇవ్వమని ఇబ్బంది పెట్టారు.ఈ విషయాన్ని మేము వ్యతిరేకించాం.. మా భూమి మేము ఎందుకు ఇస్తాము.. ఇది మా సొంత భూమి అని ఎస్ఐకి చెప్పి ఇంటికి వెళ్ళిపోయాం. ఈరోజు అనగా ది. 7/4/2026న మంగళవారం రోజున ప్రభుత్వ డొంక ప్రదేశాన్ని ఆక్రమించిన యలముడి శేఖర్ (సర్వేనెంబర్ 379), పోలంపల్లి ఉపేందర్ (సర్వేనెంబర్ 378), వీరికి అనుకూలంగా ఉన్న పెద్దమనుషులలో జటావ్గి వెంకన్న మళ్లీ ఈరోజు పంచాయతీకి రావాలని స్థానిక పంచాయతీ కార్యాలయానికి సర్పంచ్ దండా రంగయ్య సమక్షంలో పిలిపించారు. ఈ విషయంపై నేను, నా భార్య ఇద్దరం కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లాం. ఎడి ఖమ్మం సర్వే ప్రకారం కుదరదు, అది తప్పు అని వారే సొంతంగా నిర్ణయిస్తూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేసేలా నీ వ్యవసాయ భూమికి ఎలా వెళ్తావు నీ సంగతి చూస్తా నీ అంత చూస్తా అంటూ బెదిరింపులకు పాల్పడి మాపై (నేను, నా భార్య) దాడులు చేశారు. మా కుటుంబంలో నేను, మా నాన్న, మా తమ్ముడు వికలాంగులం అవ్వడంతో సమాజంలో వెనుకబడి ఉండడం చేత మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. నన్ను ఒంటరిగా రమ్మని చెప్పడంతో నేను నా భార్యని తీసుకొని వెళ్ళాను. తీరా అక్కడికి వెళ్లేసరికి అవతల వైపు వ్యక్తులకు సంబంధించి 30 మంది దాకా వత్తాసుగా వచ్చారు. వీరందరూ కలిసి మమ్మల్ని బలవంతంగా ఒప్పందానికి ఒప్పుకోవాలి అంటూ అసభ్యకరమైన పదజాలం వాడుతూ నన్ను, నా భార్యను కొడుతూ ఇష్టానుసారంగా దౌర్జన్యం చేశారు. నన్ను చంపుతాను అంటూ బెదిరింపులకు పాల్పడుతూ మీది మీదికి వచ్చారు. ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకొని ఎడి ఖమ్మం నిర్వహించిన సర్వే ప్రకారంగా క్షేత్రస్థాయిలో ఉండేలా చూస్తూ మాపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, మాకు వీరందరినీ నుంచి ప్రాణహాని ఉందని, వెంటనే మాకు ప్రాణ రక్షణ కల్పించాలని మీడియా ద్వారా కోరుతున్నామన్నారు.

# ఈ నెల 14న అంబేద్కర్ జయంతికి పూర్తి ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 7, 2026:**
భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల దృష్ట్యా ఈ నెల 14వ తేదీన పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తాలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, 9.30 గంటలకు నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయడం జరుగుతుందని, 10 గంటలకు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, అలంకరణ, మరమ్మత్తుల నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు, అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ దీపాలంకరణ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసర సేవల నిమిత్తం వైద్య శిబిరం నిర్వహణ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు అన్ని శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# బాలల హక్కుల పరిరక్షణకై అందరు సమన్వయంతో పని చేయాలి

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్మన్ సీత దయాకర్




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఏప్రిల్ 07**
జవహార్ నగర్ లోని 0-18 వయస్సు గల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సామాజిక బాధ్యతగా గుర్తెరిగి సమన్వయంతో పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్మన్ సీత దయాకర్ అన్నారు.మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి చైర్మన్ సీత దయాకర్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు చందన, సరిత హాజరైనారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడతూ జవహార్ నగర్ లోని పిల్లలను కాపాడడమే కాకుండా వారికి అవసరమైన మౌళిక సదుపాయాలైన విద్యా వైద్యం అందించడమే కాకుండా వారి బంగారు భవిష్యత్తుకు ఇప్పుడు మనం అందించే తోడ్పాటు రేపటి పునాది కావాలన్నారు. దీని కోసం జిల్లాయంత్రాంగం మొత్తం కలిసి కట్టుగా పని చేయాలని అన్నారు. అక్కడ ఉన్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకోని ఒక ప్రణాళిక ప్రకారం ఒక్కొక్కటిగా చేసుకుంటూ ముందుకు వెళ్దామన్నారు. బాలల హక్కులరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళితే ఆ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలుగుతామన్నరు. ఈ స్పెషల్ డ్రైవ్ అన్ని శాఖలు తమ తమ విధులను అంకితభావంతో పని చేయడమే కాకుండా, ఆ పిల్లలు మన పిల్లలే అనే ఆలోచనతో చేస్తే తప్పకుండా ఈ సమస్యను పరిష్కరించగలమన్నారు. అక్కడ ఉంటున్న పిల్లల వివరాలను సేకరించి అందులో స్కూలుకు వెళ్లని పిల్లల వివరాలను స్కూలు మానేసిన పిల్లల వివరాలను తనకు అందించాలని సూచించారు. అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆరోగ్యం పట్ల వారికి అవగాహన కల్పించాలన్నారు. అక్కడి పిల్లలకు కనీసం ఆధార్, బర్త్, కాస్ట్ సర్టిఫికేట్ లు లేని వారు చాలా మంది ఉన్నారని, వారికోసం అక్కడే ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి అందించాలని కీసర ఆర్డిఓను కోరారు. బాల కార్మికులు, బాల్య వివాహాలు, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్, డ్రాపౌట్ వంటి అనేక సమస్యలు అక్కడ ఉన్నాయని జిల్లాయంత్రాంగం సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధతో ఈ సమస్యలను పరిష్కరించాలన్నారు. అందుకుగాను ఏ విధంగా ముందుకువెళితే సమస్యలను పరిష్కరించగలమో అధికారులు వారి వారి అభిప్రాయాలను సలహాలను తెలియజేయాలన్నారు. చైల్డ్ లేబర్ చాలా మంది ఉన్నారని లేబర్ డిపార్ట్ మెంట్ వారిని గుర్తించి వివరాలు అందించాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ తరహాలో ఇప్పుడు కూడా ఒక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి చైల్డ్ లేబర్ ను గుర్తించాలన్నారు. అవసరమైతే సంబంధిత అధికారులకు, ఉన్నతాధికారుల దృష్టికి ఈసమస్యలను తీసుకువెళ్లి వారి సహాయ సహాకారాన్ని తీసుకొని సమస్యను పరిష్కరిద్దామన్నారు.

**జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ**
ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని ప్రణాళికబద్దంగా ప్రాధాన్యతను బట్టి ఆయా ప్రాంతాలలోని పిల్లలకు కావలసిన సదుపాయాలను అందిస్తూ ఆ వాతావరణం నుండి బయటకు తీసుకురావడానికి కావలసిన చర్యలను అన్ని శాఖలు, ఎన్జీఓల సమన్వయ సహకారంతో నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి సమస్యకు వేర్వేరు కారణాలు ఉంటాయి, కాబట్టి వాటి పరిష్కారాలు కూడా వేర్వేరుగా ఉంటాయి. ఈ ఏప్రిల్ నెలలో అంగన్‌వాడీల ద్వారా ఫ్యామిలీ సర్వే జరుగుతుంది కాబట్టి, ఆ డేటాను కూడా మనం క్రాస్ వెరిఫై చేసుకోవడానికి ఉపయోగపడడమే కాకుండా వారి సామాజిక-ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి దోహదపడు తుందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహాణలో భాగంగా విద్యా, వైద్య, లేబర్, మహిళ శిశు సంక్షేమ, బిసి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలు, పోలీసు, ఎక్సైజ్, పరిశ్రమలు,రెవెన్యూ, డిఆర్డిఓ, డ్రగ్ కంట్రోల్ తదితర శాఖల కార్యాచరణ ప్రణాళికలను అడిగి తెలుసుకొని, కావలసిన సలహాలను సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఎన్జీఓలు తదితరులు పాల్గొన్నారు.

# జీతంజానేడు పనిబారెడు

### పార్ట్ టైం స్వీపర్ల బతుకులు బాగుపడేదెన్నడో...!?

### నెలజీతం75 నుంచి ప్రారంభమైన స్లీపర్ ఉద్యోగం - వేతనాలుపెంపుకోసం సంవత్సరాలుగానిరీక్షణ -



**నేలకొండపల్లి ఏప్రిల్ 7, మీడియా టుడే**
దశాబ్దాల క్రితం పార్ట్ టైం స్వీపర్లుగా ఉద్యోగంలో చేరారు. అప్పుడు వారి జీతం నెలకు కేవలం 75 రూపాయలు మాత్రమే దశాబ్దాలు గడిచిన వారికినే టికి రేగ్యులర్ సేల్ మంజూరు చేయలేదు. పాలకులు ఇప్పుడో వంద, ఇప్పుడు.50లు జీతం పెంచారే తప్ప, వారిపై కనికరంలేదు. సర్వీసును క్రమబద్ధీకరించలేదు. ఇంత అన్యాయం జరుగుతున్నా ఉమ్మడి రాష్ట్రంలో స్వీపర్ల సమస్యను పరిస్మరించాలని ఏ సంఘాలు ఉద్యమించలేదు. ప్రభుత్వంపై ఒత్తిడి చేయలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే స్వీపర్ల పక్షాన నిలబడి గట్టిగా కొట్లాడిన నాయకుడే లేడు తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక మంది. అనేకమంది రాజకీయ నేతలు పెట్టిచాకిరి నుంచి విముక్తి చేసి పార్ట్ టైం స్వీవర్లకు రెగ్యులర్ స్కేలుమంజూరు చేస్తామని నమ్మకంగా చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు పార్ట్ టైం ఉద్యోగులు ఉండరని. అందరిని రెగ్యులైజ్ చేస్తామని అనేక బహిరంగ సభలలో చెప్పారు. స్పష్టమైన హామీ కూడా ఇచ్చారు దాంతో స్వరాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు బాగుపడతాయని స్వీపర్లంతా గంపడాశలు పెట్టుకున్నారు. దీంతో వీరు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు.చిరుద్యోగులై నప్పటికీ సకల జనుల సమ్మె చేశారు. కానీ తెలంగాణ ఉద్యమంతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం స్వీపర్లను పట్టించుకోకపోవడంతో వారి ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు 43 మంది స్వేపాకు ఉండగా నేలకొండపల్లి మండలంలో. ఎప్పటికైనా జీతాలు పెరుగుతాయనే ఆశతో పనిచేస్తున్న స్వీపర్లు వారికి పదవి విరమణ వచ్చేంతవరకు కొనసాగుతూనే ఉన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ స్కేలు మంజూరు చేయకపోవడం దురదృష్టకరం. తమని ఆదుకోవాలని స్వీపర్లు చేస్తున్న విన్నపాలు అరణ్య రోదనగానే మిగిలిపో తున్నాయి. వీరిని ఆర్థిక సమస్యలు వెంటాడి వేధిస్తున్న కుటుంబం అతలాకుతలం అవుతున్నా ఉద్యోగంలో కొనసాగుతున్న రాష్ట్రంలోని పార్ట్ టైం స్వేపర్ల (కాంటింజెంట్ ఉద్యోగుల) దీనస్థితి ఇది.1979 నుంచి 1989 వరకుపాఠశాల అవసరాల దృష్ట్యా స్వీపర్ పోస్టులు మంజూరు చేసి భర్తీ చేశారు.అలానియామకమైన వారిలో మెజార్టీ స్వీపర్లు ఇప్పటికే రిటైరైయ్యారు, కొందరు సర్వీస్ లో ఉండగానే చనిపోయారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3,000 మంది వరకు పార్ట్ టైం స్వీపర్లు ఉన్నారు. (పి టి ఎస్ ) వీరంతా జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్నారు.1979లో వీరికి నిర్దేశించిన జీతం నెలకు రూ.75 రూపాయలే,నియామకమైన10 ఏళ్లకు 1989లో జీతం రూ. 150కి పెంచారు.ఆ తర్వాత 1991లో రూ. 350కి పెంచారు 1994లో రూ. 500కి పెంచారు, 2003లో రూ. 780 పెంచారు, 2006లో రూ. 1,071 పెంచారు , జూలై 2008లో రూ.1.298లకి పెంచారు. డిసెంబర్ 2010లో రూ.1623లకి పెంచారు, సెప్టెంబర్ 2019లో రూ.4 వేలకి పెంచా రు ,15 జూన్ 2021 నుంచి నెలకు రూ. 5.200లు చెల్లిస్తున్నారు. రెగ్యులర్ ఆరీస్ బార్డినేట్స్ ( అటెండర్ల)కు ఏ మాత్రం తీసిపోకుండా విధులు నిర్వహించే స్వీపర్లకు చెల్లించే వేతనం రోజుకు రూ. 173 రూపాయల33 పైసలు వైపుణ్యం లేని దినసరి కూలీలు సైతం రాష్ట్రంలో రోజుకు రూ. 6000 నుండి1000 రూపాయల వరకుపొందుతున్న ఈ రోజుల్లో పార్ట్ టైం స్వీపర్లకు ప్రభుత్వం ఇస్తున్న వేతనం ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కనీనవేతుకాల చట్టం ప్రకారం చూసినా స్వీవర్లకు ఎంతో అన్యాయం జరుగుతోంది.వర్క్ ఫుల్... సౌకార్యాలు నిల్...! ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకుఉండే ఏ సౌకర్యమూ స్వీపర్లకు లేదు. సెలువులు లేవు... అత్యనవర పరిస్థితి ఉండి లీడ్ పెడితే, ఆరోజు రావలసిన వేతనం కట్. మెడికల్ రీయంబర్స్మెంట్ స్కీమ్ నగదు రహిత వైద్యానికి వీరు అర్హులు కాదు. పిఆర్సీలు ఉండవు. కరువు భత్యం అలవెన్స ఊసే ఉండదు. దురదృష్టవశాత్తు స్వీపర్ చనిపోతే ఆ కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఎవరు. రిటైడ్ అయితే పెన్షనరీ బెనిఫిట్స్ ఉండవు. అసలు ప్రభుత్వం దృష్టిలో స్వీపర్లు హక్కులు లేని నెల జీత గాళ్లు మాత్రమే. సౌకర్యాలు లేకపోయినా. అనేక ఇబ్బందులు ఉన్నా భవిష్యత్తులో తమకు రెగ్యులర్ స్కేల్ వస్తుందనే ఒకే ఒక్క ఆశతో మాత్రమే వారు పని చేస్తున్నారు. పంటి బిగువున బాధను భరిస్తూ ఉద్యోగంలో కొనసాగుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్వీపర్లు రోజుకు4 గంటలు మాత్రమే పని చేయాలి. ఆ తర్వాత వారు మరే దైనా పార్ట్ టైం పని చేసుకోవాలని ప్రభుత్వ ఉద్దేశం ప్రస్తుత సమాజంలో పార్ట్ టైం ఉద్యోగాలు ఎక్కడ దొరుకుతాయి...? పార్ట్ టైం ఉద్యోగం చేసే సాంస్కృతి ఆ పని విధానం మన దగ్గర ఉందా..? అయినా స్వీపర్లు పేరుకు మాత్రమే పార్ట్ టైం ఉద్యోగులు కానీ పని మాత్రం ఫుల్ టైం చేయాల్సిందే. వాస్తవానికి ఉదయం పాఠశాల సమయం ముగిసిన తర్వాత ఉపాధ్యాయులు విద్యార్థులు స్కూలు నుంచి వెళ్ళిపోతారు. ప్రభుత్వం మూడు నాలుగు దశాబ్దాల నుంచి అరకొర గీతాలు చెల్లిస్తూ స్వీపర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటుంది.

**ప్రభుత్వానికివీరిపైదయ కలిగేదేప్పుడు**
**రెగ్యులర్ స్కేల్ ఇచ్చేదెన్నడో....!?**

**నవంబర్,25. 1993 నాటికి**
10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన స్వీపర్లకు రెగ్యులర్ స్నేల్ మంజూరు చేసి అటెండరుగా నియమించాలని జీవో ప్రకారం రెగ్యులర్ స్కేల్ పొందటానికి అర్హత కలిగిన స్వీపర్లు వెయ్యి మందికి పైగానే వివిధ జిల్లాల్లో ఉన్నారు. జీవో జారీ అయి 3దశాబ్దాల పుణ్యకాలం గడిచినా నేటికి పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదు. ఓ వైపు వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లు లేరు. కనీసం గంట కొట్టే దిక్కులేక పాఠశాలలు అబ్బందులు ఎదుర్కొంటున్నాయి. హెడ్మాస్టర్లు టీచర్లే గంట కొట్టే పరిస్థితిరాష్ట్రంలోని వందలాది న్యాళ్ళలో ఉంది. మరో వైపు స్వీపర్లను మాత్రం అటెండర్లుగా నియామకం చేయడం లేదు. ఇంత అన్యాయం మరెక్కడైనా ఉంటుందా ? పైగా స్వీవర్లను అటెండర్ గా నియమించడానికి అదనపు గ్రాంట్ అవసరమే లేదు. ఖాళీ అటెండర్ పోస్టులకు కూడా ప్రభుత్వం ఏటా బడ్జెట్ లోనే జీతాల గ్రాంట్ కేటాయిస్తుంది. ఆ గ్రాంటు నుండే వేతనాలు చెల్లించవచ్చు. అదనంగా ఒక్క నయపైన భారం పడకుండా స్వీపర్లనుఆదుకునే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. యూనివర్సిటీ విద్యార్థుల. నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా, ఆర్థికంగా భారమైన కాంట్రాక్టు లెక్చరర్లక్షను క్రమబద్ధీకరించిన రాష్ట్ర ప్రభుత్వం, విరుద్యోగులపైన స్వీపర్ల గోడు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థంకావడంలేదు.

**సంఘాలు చొరవ చూపాలి.**
తమ సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాలు చి త్తశుద్ధితో కృషి చేయడం లేదని స్వీవర్లు ఆవేదన చెందుతూన్నరు.. స్వీవర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరు సమస్యను ప్రభుత్వాల ముందు పెట్టి ఉద్యమాలకు ప్రజల మంచి. నైతిక మద్దతు పొందుతున్న ఉద్యోగ సంఘాలు, దర్చల సందర్భంలో తమ సమస్య పరిష్కారం కోసం గట్టిగా ప్రయత్నం చేయడం లేదనే భావన స్వీవర్లలో ఉంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఎన్నోసార్లుఆందోళనా కార్యక్రమాలు నిర్వహించారు. తమకు రెగ్యులర్ స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ మండల. జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు సైతం చేశారు.తమ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఆందోళన విరమించకూడదని స్వీపర్లు గట్టి పట్టు పడుతున్నారు.జిల్లాలో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టులను స్వీవర్లకు రెగ్యులర్ స్వేలు మంజూరుతో భర్తీ చేస్తే నగం సమస్య పరిష్కారం 'అవుతుంది. అటెండర్ పోస్టులు మంజూరు లేని ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్ర వ్యాప్తంగా వేలల్లో ఉన్నాయి. వాటికి నూతన అటెండర్ పోస్టులు శాంక్షన్ చేసి స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరు చేస్తే మొత్తం సమస్య పరిష్కారం అవుతంది. 212 జీవో పరిధిలో లేని స్వీవర్లకు రెగ్యులర్ సేర్వల్ మంజూరుకు అవసరమైతే జీవోను సవరించైనాసరే. పరిష్కరించాలి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చొరవ తీసుకంటెనేఇదిసాధ్యమవుతుంది. ఈ చర్యతో ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ల కొరత కూడా తీరుతుంది. దీంతో పాటు ఏలాంటి పెన్షన్ బెనిఫిట్స్. ఇవ్వకుండానే ఉద్యోగ విరమణ చేయించి కాళీ చేతులతో ఇంటికి పంపించిన స్వీపర్ల పై కాస్తయినా కనికరం చూపాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీపర్ల సమస్యలను అవగాహన చేసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సముచిత నిర్ణయం తీసుకొని ఆ కుటుంబాలను ఆదుకోవాలని స్వీపర్ల కుటుంబాలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నాయి.
(భైరం ప్రసాదరావు ఫ్రీలాన్స్ జర్నలిస్టు నేలకొండపల్లి)

# మల్లికార్జున్ నగర్‌లో మురుగునీటి కాలువ, వర్షపు నీటి కాలువ ప్రధాన పైప్‌లైన్‌పై కబ్జాలు తొలగించాలి

- ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయాలి
- ఉప కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత
- స్థల పరిశీలన చేసి త్వరలో చర్యలు: అధికారుల హామీ




**ఉప్పల్, ఏప్రిల్ 07(మీడియా టుడే ప్రతినిధి):**
చిలుకానగర్ విభాగంలోని మల్లికార్జున్ నగర్, బొడ్రాయి ప్రాంతాల్లో మురుగునీటి కాలువ, వర్షపు నీటి కాలువ ప్రధాన పైప్‌లైన్‌పై ఉన్న కబ్జాలను వెంటనే తొలగించాలని మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఉప కమిషనర్ శైలజ ని కలిసి స్థానిక ప్రజలతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిలుకానగర్ గుట్ట, బొడ్రాయి ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు, వర్షపు నీరు వెళ్లే పాత పైప్‌లైన్‌పై కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీంతో మురుగునీరు సక్రమంగా వెళ్లక ఇళ్ల ముందే నిల్వ ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పాత పైప్‌లైన్ స్థానంలో నూతన ప్రధాన పైప్‌లైన్ ఏర్పాటు చేసి, దానిని సాగు నీటి కాలువలో కలపాలని సూచించారు. దీనిపై స్పందించిన ఉప కమిషనర్ శైలజ, నీటి సరఫరా విభాగం అధికారులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించి త్వరితగతిన నూతన పైప్‌లైన్ ఏర్పాటు చర్యలు చేపడతామని తెలిపారు. పైప్‌లైన్‌పై ఉన్న అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, వాటిని వెంటనే తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈ వెన్నెల గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, జల్లి మోహన్, మౌలాలి, శ్యామ్, బంటి గౌడ్ తదితరులు మరియు బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను ఎమ్మెల్యే పరిష్కరించాలి



మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 7 2026: సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల కుటుంబాలు ఉపాధి కొల్పోయి రోడ్డున పడ్డ పట్టించుకోని నియోజకవర్గ ఎమ్మెల్యే ఇప్పటికైనా స్పందించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం రెండవ రోజు ర్యాలీ నిర్వహించామని తెలిపారు.అధికారులు వెంటనే స్పందించి ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యను పరిష్కరించకుంటే ప్రజల మద్దతు కూడగట్టి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ల టెండర్ రాలేదనే కారణంతో దాదాపుగా 220 కుటుంబాలు రోడ్డున పడ్డి, నెల రోజులు దాటిన చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి స్పందించకపోవడం బాధాకరం ఓట్లు వేసి గెలిపించిన ఈ కార్మిక కుటుంబాలు నేడు ఉపాధి కోల్పోయి ఆర్థికపరంగా, మానసికంగా ఇబ్బందులు పడుతుంటే నేనున్నా అని ధైర్యం ఇవ్వాల్సిన పాలకులే నేడు స్పందించకపోవడం అంటే ఓట్లేసి గెలిపించిన ఈ కార్మిక వర్గాన్ని మోసం చేయడమే అవుతుంది అన్నారు. ఇప్పటికైనా కార్మికుల దయనీయ దుస్థితిని అర్థం చేసుకొని కొత్త టెండర్ వచ్చే విధంగా, కార్మికులను ఎలాంటి షరతులు లేకుండా విధిలోకి తీసుకునే విధంగా ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని 220 కుటుంబాల తరఫున సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు తరపున విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు.అలాగే అధికారుల నిర్లక్ష్యం మూలంగా రోడ్డున పడ్డ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని జరుగుతున్న పోరాటంలో భాగంగా ఈరోజు పాల చెట్టు ఏరియాలో శాంతియుతంగా నిరసన ర్యాలీ చేయడం జరిగిందనారు. ఇప్పటికైనా అధికారులు ప్రైవేట్ప్ సెక్యూరిటీ కార్డులను విధులకు తీసుకునే విధంగా చర్యలు తీసుకోకపోతే ఈ పోరాటానికి ప్రజల మద్దతును కూడగట్టి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియుగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్ముకోవడానికి అర్హత ఉండదు

**కట్టుకోవడానికి అనుమతులు ఉండవు**

**చంద్రుగొండలో అక్రమ వెంచర్.. పట్టించుకోని అధికారులు**

**గిరిజన చట్టాలను కాలరాస్తూ హైవే పక్కనే వెంచర్లు**

**అధికారుల కంట ఇప్పటివరకు పడలేదంటారా**



**చంద్రుగొండ, ఏప్రిల్ 7 (మీడియా టుడే ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం చంద్రుగొండ పంచాయతీ పరిధిలో చంద్రుగొండ నుండి కొత్తగూడెం వెళ్లే నేషనల్ హైవే రోడ్డుని ఆనుకొని పెట్రోల్ బంక్ ప్రక్కన గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ వెంచర్లు వెలిశాయి. నిత్యము అధికారులు ఈ రోడ్డు వెంటనే అటు ఇటు వెళుతుంటారు కానీ ఏ అధికారి కంట ఈ అక్రమ వెంచర్ల బాగోతం కనిపించలేదా ? లేక అధికారులకు తెలిసి ఈ అక్రమ వెంచర్లు వేస్తున్నారా అనే సందేహం తో ప్రజలు సందేహ పడుతున్నారు. 1/70 యాక్ట్ లో వెంచర్లు వేయడానికి ఎటువంటి అనుమతులు ఉండవు అయినప్పటికీ గత కొన్ని రోజులుగా ట్రాక్టర్ల ద్వారా వందల ట్రిప్పుల మట్టి పట్టపగలే అక్రమ వెంచర్లలో పోసి జెసిబి లతో చదును చేస్తున్న పంచాయతీ అధికారులకు గానీ మండల అధికారులు కానీ కనిపించలేదంటారా లేక ఇంకేమైనా జరిగి ఉంటుందా? వందల ట్రిప్పుల మట్టి వెంచర్లలో పోసి రోడ్లు తయారుచేసి ప్లాట్లుగా విభజించి అమ్ముతున్న ఏ ఒక్క అధికారికీ కూడా కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. చంద్రుగొండలో మట్టి వ్యాపారం జోరుగా కొనసాగుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోరు అనే గుసగుసలు లేకపోలేదు. ఫిర్యాదులు అందినప్పటికీ రెవెన్యూ శాఖ వారు ఎటువంటి చర్యలు తీసుకోరు.. అక్రమ మట్టి వ్యాపారులకు రెవెన్యూ శాఖకు సంబంధాలు బలంగానే ఉన్నాయి అనడంలో ఎటువంటి సందేహమే లేదు. దానికి ఉదాహరణ పట్టా పగలు వందల ట్రాక్టర్లతో మట్టిని హైవే రోడ్డు పక్కనే పోసి గిరిజన చట్టాలను తుంగల తొక్కుతూ అక్రమ వెంచర్లు వేసి ప్లాట్లుగా విభజించి సొమ్ము చేసుకుంటున్నా అధికారులకు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుండడం అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోతుంది. గత నెల రోజుల క్రితం నుండి ఈ తంతాంగం అంతా జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొంటే కొనేవారికి తప్పవు ఇబ్బందులు. ప్లాట్ కొన్నాక ఇల్లు కట్టుకుందామనుకుంటే అనుమతులు ఉండవు కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాత్రం అన్ని అనుమతులు ఉన్నాయంటూ మాయమాటలు చెప్పి ఫ్లాట్లను అమాయక ప్రజలకు అంటగడుతున్నారు. ఒకసారి రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధహస్తాల్లో చిక్కుకున్నామ్మా అంతే సంగతులు డబ్బు తిరిగి రాదు ఫ్లాట్ కూడా తిరిగి రాదు. అమ్ముకోవడానికి అర్హత ఉండదు కట్టుకోవడానికి అనుమతులు ఉండవు మోసపోకుండా ప్రజలను కాపాడాల్సిన అధికారులు మాకు ఏమీ తెలవదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనవద్దని కొంటె ఎటువంటి ఇబ్బందులు తలెత్తుతాయో ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉన్నది. ఎంతో కష్టపడి పైసా పైసాకూడబెట్టుకుని ఫ్లాట్ కొనుక్కొని ఇల్లు కట్టుకుందాం అనుకున్న వారి ఆనందం కాస్త బూడిదల పోసిన పన్నీరుగా మిగిలిపోతుంది. కావున అధికారులు వెంటనే స్పందించి అక్రమ వెంచర్లలో ఫ్లాట్లు కొనవద్దని పేపర్ ద్వారా ప్రకటన ఇవ్వాలని కోరుతున్న ప్రజలు.

# రైతునేస్తం కార్యక్రమానికి రైతులు అధికంగా హాజరయ్యేందుకు అధికారులు కృషి చేయాలి

**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రితుమ్మలనాగేశ్వరావు**



**నేలకొండపల్లి ఏప్రిల్ 7 మీడియా టుడే**
ప్రతి మంగళవారం నిర్వహించే 'రైతునేస్తం' కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనేలా స్థానిక అధికారులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఆదేశించారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయం నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రి యూరియా యాప్ వినియోగం వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే 'రైతునేస్తం' కార్యక్రమ లక్ష్యమని మంత్రి చెప్పారు.యూరియా యాప్ పై రైతులఅభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ తో లైన్లలో నిలబడే బాధ తప్పిందని,ఇంట్లో నుంచే యూరియాను బుక్ చేసుకోని,తెచ్చుకునేందుకు వీలు కలిగిందని,దీంతో సమయం వృథా కాకుండా ఉందని రైతులు యూరియాయాప్నికొనియాడారు అధిక యూరియా వాడకం ద్వారా వచ్చే అనర్థాలను రైతులకు ఈ సందర్భంగా మంత్రి వివరించారు .దేశంలోనే అధికంగా యూరియా వాడుతున్న రాష్ట్రాలలో తెలంగాణఉందని, ఇదిఎంతమాత్రంఆమోదయోగ్యం కాదని ఆయన చెప్పారు. రైతులు యూరియాను అధికంగా వినియోగించవద్దని ఆయన రైతులనుకోరారు. యూరియాను అధికంగా వాడటం వల్ల, నేలఆరోగ్యం దెబ్బతినడంతో పాటు,రానురాను దిగుబడులు కూడా తగ్గుతాయని,చీడ పీడల సమస్యలు పెరుగుతాయని చెప్పారు.ఇప్పుడుపంటలకోతల సమయం వచ్చిందని,రైతులు కోతల అనంతరం వచ్చే పంట వ్యర్థాలను కాల్చవద్దని మంత్రి ఈ సందర్భంగా రైతులకు సూచించారు.పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని.రైతులు తాము పండించే అన్ని పంటలలో పామాయిల్ పంటను కూడా వేయవచ్చని,పామాయిల్ పంటను వేసి కూడా వరి,పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు పండించుకోవచ్చని తుమ్మలరైతులక ువివరించారు. రైతులందరు పామాయిల్ పంటను సాగుచేస్తేస్థిరమైన అధిక ఆదాయం పొందే వీలుంటుందని మంత్రి చెప్పారు.

# భవాని నగర్ అభివృద్ధిపై కాంగ్రెస్ అబద్ధ ప్రచారం

**బీఆర్ఎస్ నిధులతో నిర్మించిన రోడ్లపై కాంగ్రెస్ పాలాభిషేకాలు**

**- ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న కాంగ్రెస్ నేతలు**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్,మెడల మల్లికార్జున్ గౌడ్**



**ఉప్పల్, ఏప్రిల్ 07 (మీడియా టుడే ప్రతినిధి):**
భవాని నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంజూరైన అభివృద్ధి పనులను కాంగ్రెస్ నేతలు తమదిగా చూపించుకునే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. కార్పొరేటర్ ప్రత్యేక బడ్జెట్ ద్వారా మంజూరైన రూ.80 లక్షల నిధులతో భవాని నగర్ ప్రధాన సిమెంట్ రహదారి, అలాగే హెచ్ఎంటీ నగర్ రహదారి నెం.6, 7ల నిర్మాణ పనులు చేపట్టినట్లు వారు స్పష్టం చేశారు.ఈ పనులపై కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకాలు నిర్వహించడం పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. ప్రజలకు నిజాలు తెలియకుండా తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు.సోమవారం భవాని నగర్ ప్రధాన రహదారిపై నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, ఈ పనులకు సంబంధించిన అన్ని ఆధారాలను ప్రజల ముందుంచినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ నాయకులు తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేయడం దురదృష్టకరమని విమర్శించారు.డివిజన్‌లో కాంగ్రెస్ చేపట్టిన పనులపై ఎప్పుడూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని, కానీ బీఆర్ఎస్ నిధులతో చేసిన పనులపై క్రెడిట్ తీసుకోవడం అనైతికమని పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో రాజకీయాలు చేయకుండా ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడల మల్లికార్జున్ గౌడ్, మేకల ముత్యం రెడ్డి, రామకృష్ణ, భూపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, రాంచందర్, మక్తాల శేఖర్ గౌడ్, రాజబాబు, జయరాజ్, మంగోల్ శివ, హరిప్రసాద్, వాసు, రోహిత్, శ్రీనివాస్, నరసింహ, శేఖర్ రెడ్డి, మల్లేష్, ఈశ్వర్, ఫైజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి ఆరోగ్యం సమాజ అభివృద్ధికి పునాది

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - -మాతృ మరణాలు (ఎం ఎం ఆర్ ), శిశు మరణాలు (ఐ ఎం ఆర్ )ను సున్నాకి చేరేలా కృషి చేయాలి.**

**ఫోన్ స్క్రీన్ టైం గణనీయంగా తగ్గించాలి - -శారీరక దృఢత్వంతో మానసిక ఆరోగ్యం మెరుగు.**

**-ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**






**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**
ప్రతి ఒక్కరి ఆరోగ్యం సమాజ అభివృద్ధికి పునాది అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా అతిపెద్ద సంపద ఆరోగ్యమని, ఆరోగ్యం లేకుండా కోట్ల సంపద ఉన్నా ఉపయోగం లేదని తెలిపారు. వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది మానవాళి బాధలను తగ్గించే గొప్ప సేవలో ఉన్నారని, సమాజంలో వారికి విశేష గౌరవం ఉందని అన్నారు. టెక్నాలజీ పెరుగుతున్నప్పటికీ, వైద్య రంగంలో అభివృద్ధి శాస్త్రీయ పురోగతికి ప్రధాన ప్రమాణమని తెలిపారు. శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం ఇవన్నీ సమానంగా ముఖ్యమని తెలిపారు. ప్రస్తుతం ఒంటరితనం పెద్ద సమస్యగా మారిందని, సామాజిక సంబంధాలు పెంపొందించు కోవడం ద్వారా దీనిని తగ్గించవచ్చని సూచించారు.నిత్యం నడక, వ్యాయామం, ప్రకృతిలో సమయం గడపడం చాలా అవసరమని, శారీరక దృఢత్వం పెరిగితే మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుందని తెలిపారు. డిప్రెషన్, ఆత్మహత్య ఆలోచనలను తగ్గించడానికి శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవడం కీలకమని, ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా పనులు చేసుకోవడం ద్వారా శారీరక చురుకుదనం పెంపొందించు కోవాలని సూచించారు.కుటుంబాన్ని సక్రమంగా చూసుకోవాలంటే మనం ఆరోగ్యంగా ఉండాలని, రోజుకు కనీసం అరగంట నుండి గంట వరకు వ్యాయామం చేయాలని సూచించారు. ప్రతి రోజూ శ్వాస వ్యాయామాలు, ధ్యానం చేయడం ద్వారా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవచ్చని తెలిపారు.ఫోన్ వినియోగం ప్రస్తుతం చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ఒక పెద్ద సమస్యగా మారిందని, మనుషులు ఫోన్లకు బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అవసరమైనప్పుడు మాత్రమే ఫోన్ వినియోగించాలని, స్క్రీన్ టైమ్ తగ్గించుకోవాలని సూచించారు. అనవసర ఒత్తిడిని తగ్గించేందుకు అన్ని యాప్‌ల నోటిఫికేషన్లు ఆఫ్ చేసుకోవాలని, ముఖ్యమైన పనుల కోసం అవసరమైన సమాచారాన్ని స్వయంగా పొందవచ్చని తెలిపారు.నాణ్యమైన ఆహారాన్ని పరిమిత మోతాదులో తీసుకోవాలని, క్రమం తప్పకుండా ఉపవాసం ఉండడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే మంచి సమాజం సాధ్యమవుతుందని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మాతృ మరణాలు (ఎం ఎం ఆర్ ), శిశు మరణాలు (ఐ ఎం ఆర్ )ను సున్నాకి చేరేలా కృషి చేయాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, క్రమం తప్పకుండా ఫాలో అప్ చేస్తూ సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు.అదే విధంగా టిబి నిర్మూలనతో పాటు ఇతర ఆరోగ్య కార్యక్రమాల్లో కూడా ఖమ్మం జిల్లాను ముందంజలో ఉంచాలని సూచించారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం విశిష్ట సేవలు అందించిన డాక్టర్లను, ఆర్.ఎం.ఓ, జిఎంసీ సిబ్బంది, నర్సింగ్ అధికారులు, ఎంపీహెచ్ఎస్ (ఎఫ్)ఎంపిహెచ్ఈఓ, ఆశా కార్యకర్తలు, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులకు ప్రశంసా పత్రాలు (సర్టిఫికెట్లు) ప్రదానం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, అదనపు డిఎంహెచ్ఓ డా. చందూ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. వేణుమాధవ్, వైద్య అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ ఏప్రిల్ 7 (మీడియా టుడే)**

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో కార్మికులుగా.విధులు నిర్వహిస్తున్న మైస స్వామి,నర్సింలు తండ్రి మైసయ్య అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న.బి ఆర్ ఎస్ యువ నాయకుడు సిద్ధిపేట జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ గుప్త మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి తక్షణ సహకారం కొంత ఆర్థిక సహాయం అందజేశారు

## బ్లాక్ కాంగ్రెస్ ఇన్చార్జ్ మున్సిపల్ ఇంచార్జ్ లకు సన్మానం



**మందమర్రి / మీడియా టుడేఏప్రిల్ 7, 2026:**

మందమర్రి బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా డిసిసి వైస్ ప్రెసిడెంట్ బెల్లంకొండ కర్ణసాగర్ రావు , మందమర్రి మున్సిపాలిటీ ఇన్చార్జిగా డిసిసి సెక్రెటరీ గోపతి బానేష్ లను మందమర్రి పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ జనరల్ సెక్రటరీ సోతుకు సుదర్శన్ లు శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.వీరితో పాటు మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా,మైనారిటీ అధ్యక్షులు జమీల్,సీనియర్ నాయకులు ఎర్ర రాజు,బుర్ర ఆంజనేయులు, రాచర్ల గణేష్ యువజన నాయకులు రాయబారపు కిరణ్,మూడారపు శేఖర్ మాయ తిరుపతి సోతుకు ఉదయ్ లు కూడా ఉన్నారు.

## అవార్డు గ్రహీతలు తమ విధులను ఉత్సాహంతో నిర్వహించాలి

**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం లో పాల్గొన్న కలెక్టర్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్07(మీడియా టుడే):**

పాల్వంచ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో చికిత్స అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. అదేవిధంగా అవార్డు గ్రహీతలు తమ విధులను మరింత ఉత్సాహంతో నిర్వహించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను అందజేయడం జరిగింది. అంతేకాకుండా ఉన్నత విద్య కోసం వెళ్లుతున్న వైద్యాధికారులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ మధువర్ణ, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ దినేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ హరీష్, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఏపీఓ ధనుంజయ రాజు

**మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 7**



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారురూర్ గ్రామంలో గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న చెరువు కూడికతీత ఉపాధి హామీ పనులను మండల ఏపీఓ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల సమీక్షించడంతో పాటు. కూలీల మాస్టర్ రోల్స్ ను పరిశీలించి. పనులు పారదర్శకంగా మరియు నిబంధనల ప్రకారం నిర్వహించబడు తున్నాయి అన్న విషయాన్ని ధృవీకరించారు. కూలీలకు సరైన విధంగా ఉపాధి కల్పించ బడుతున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సీనియర్ మెట్లు అంజలమ్మ సీతా మహాలక్ష్మి శ్రీనివాసులు ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

# అక్రమ వెంచర్ల దందా

**అమాయకులకు ఎర - 1/70 గిరిజన చట్టాలను పట్టించుకోని వెంచర్లు.**

**పంచాయతీరాజ్ చట్టం 2018 హెచ్చరికలు లెక్కచేయని రియల్ ఎస్టేట్ వ్యాపారులు.**

**అనుమతులు లేని ప్లాట్లతో ప్రజలు మోసపోతున్న పరిస్థితి.**









**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్07(మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారం మళ్లీ ఊపందుకుంది. గిరిజన ప్రాంతాలకు వర్తించే 1/70 చట్టాలను తుంగలో తొక్కుతూ వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి వెంచర్లు వేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. “ప్లాట్ ఫర్ సేల్” బోర్డులతో ఆకర్షిస్తూ అనుమతులు లేని ప్లాట్లను విక్రయిస్తున్న ఘటనలు విస్తృతంగా జరుగుతున్నాయి.ఇప్పటికే పంచాయతీ అధికారులు పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం అనుమతి లేని వెంచర్లు కొనుగోలు, విక్రయం చేస్తే శిక్షార్హులవుతారని హెచ్చరిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినప్పటికీ, వాటిని తొలగించి తిరిగి అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంచర్లలో ప్లాట్లుగా విభజించి ముగ్గులు పోసి విక్రయాలు జరుపుతుండగా, కొనుగోలు చేసిన వారు తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది.వ్యవసాయ భూములను చదును చేసి ప్రభుత్వ అనుమతులు లేకుండా లేఅవుట్లు వేయడం, సర్వే నెంబర్ 24లో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు కూడా కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ రియల్ ఎస్టేట్ దందా కారణంగా భూవివాదాలు పెరిగి, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు.అనుమతులు లేని వెంచర్లు కొనుగోలు చేస్తే భారీ నష్టాలు తప్పవని, ఇప్పటికే పలువురు బాధితులుగా మారిన ఘటనలు ఉన్నాయని అధికారులు ముందుగానే హెచ్చరించినా, వ్యాపారులు మాయమాటలతో ప్రజలను ఆకర్షిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ వెంచర్లపై కఠిన చర్యలు తీసుకుని, ప్లాట్ల ఆనవాళ్లు తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ.**

సంబంధిత వెంచర్‌పై గతంలోనే చర్యలు తీసుకుని అక్కడ ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించవద్దని హెచ్చరిస్తూ బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు రాత్రివేళల్లో ఆ బోర్డును తొలగిస్తున్నారని, ఇప్పటివరకు వారిని గుర్తించలేకపోయామని చెప్పారు. తాను శిక్షణ నిమిత్తం వెళ్లడం వల్ల ప్రత్యక్షంగా వెళ్లలేకపోయినా, సిబ్బందిని పంపించి అక్కడ పనిచేస్తున్న వారిని హెచ్చరించినట్లు వెల్లడించారు.

# వంట కార్మికులకు వేసవి వేతనం ఇవ్వాలి

**మద్దాల ప్రభాకర్ రావు**

**మీడియా టుడే మధిర:**

మధ్యాహ్నం భోజనం కార్మికులకు వేసవి సెలవుల్లో వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్రావు డిమాండ్ చేశారు. ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని స్థానిక రామిశెట్టి పుల్లయ్య భవనం లో మంగళవారం చింతిరాల దేవకరణ అధ్యక్షతన సిఐటియు అనుబంధ సంఘం మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట కార్మికులు వేలాదిమంది గత 24 సంవత్సరాలుగా అతి స్వల్పమైన తక్కువ వేతనం ఇస్తూ ప్రభుత్వం వారి చేత వెట్టిచాకిరి చేయించుకుంటూ కనీస వేతనం కూడా ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎంతో కాలంగా సుదీర్ఘంగా వంట కార్యక్రమాలు యొక్క సమస్యల పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. వేతనాల పెంపు కోసం అనేక పోరాటాలు ఫలితంగా వంట కార్యక్రమాలకు వెయ్యి నుండి రెండు వేలు సాధించుకోవడం జరిగిందని వెల్లడించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడితే వంట కార్మికులకు కనీస వేతనం పదివేలుఇస్తామని హామీ ఇచ్చారని హామీని



నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వంట కార్మికులకు సామాజిక భద్రత కల్పించే పీఎఫ్,ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా పథకం అమలు చేయాలని,గతంలో అల్పాహారం చేసిన బిల్లులు పారితోషక బకాయిలను సత్వరం చెల్లించాలని డిమాండ్ చేశారు, మధ్యాహ్నం భోజనం వంట కార్మికులకు కోడిగుడ్లను, నిత్యవసర వస్తువులను ప్రభుత్వమే ఇవ్వాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో విజయ,లక్ష్మి,శాంత కుమారి, పార్వతి తదితర కార్మికులు పాల్గొన్నారు

# ఉప్పల్‌లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కోసం స్థల పరిశీలన

**- మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఖాళీ స్థలం పరిశీలన**

**- ఆసుపత్రి నిర్మాణానికి అనుకూలమని అధికారుల అభిప్రాయం**

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచన మేరకు చర్యలు**





**ఉప్పల్, ఏప్రిల్ 07(మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరైన నేపథ్యంలో, ఆసుపత్రి నిర్మాణానికి అనుకూలమైన స్థలాల పరిశీలన కార్యక్రమం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచన మేరకు మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద సర్వే నంబర్ 84లో ఖాళీగా ఉన్న స్థలాన్ని అధికారులు పరిశీలించారు.ఈ పరిశీలనలో ఉప్పల్ మండల తహసిల్దార్ పూల్ సింగ్, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. పరిశీలించిన స్థలం ఆసుపత్రి నిర్మాణానికి అనుకూలంగా ఉండటంతో పాటు, అవసరాలకు సరిపోతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి ఉప ప్రధాన అధికారి వేణుగోపాల్, మేనేజర్ రోహిత్, రెవెన్యూ శాఖ అధికారులు, స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, ఫైళ్ల ప్రవీణ్, అల్లాడి కృష్ణ యాదవ్, పద్మరెడ్డి, ఉస్మాన్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# సన్మానం



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 7:**
రాయికల్ పట్టణంలోని బస్టాండ్ లో మంగళవారం అటో సంక్షేను సంగము అడ్డా 3 ఆద్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కౌన్సిలర్ రాకేష్ నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సామల్ల ప్రసాద్, కోశాధికారి జమీల్, నాయకులు షాకీర్, అఫ్రోజ్, నరేష్, రాజశేఖర్, గంగాధర్, మోసిన్, సలీం, మునవర్, షకీల్, రాజం, అక్బర్, లింగన్న, రవి, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకు 36 గుంటల భూమి కేటాయింపు

**ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి మరొక ముందడుగు**

**- ఆచార్య ఉమేష్**




**చిగురుమామిడి మండలం రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 07 :**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ ప్రాంత విద్యా విస్తరణకు దోహదపడే కీలక నిర్ణయాన్ని రెవిన్యూ అధికారులు ఉమ్మాపూర్ గ్రామ సమీపంలోసర్వే నెంబర్ 132/1లొ 36 గుంటల భూమిని శాతవాహన సాంకేతిక కళాశాలకు కేటాయించి ఉత్తర్వులు రిజిస్ట్రార్ కి పంపించారు. ఈ భూమిలో నూతన విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కలాశాల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కళాశాల ద్వారా హుస్నాబాద్ పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి రానున్నదని, విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుందని స్థానిక యువతకు మెరుగైన విద్యావకాశాలు కల్పించడమే కాకుండా, హుస్నాబాద్ విద్యారంగంలో కొత్త అధ్యాయం మొదలైందని, ఇది ప్రాంతీయ అభివృద్ధికి నిలుస్తుందని ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో పేదల ఆరోగ్యానికి భరోసా

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**268 మంది లబ్ధిదారులకు రూ.75.40 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల ఆరోగ్యానికి భరోసా లభిస్తోందని, పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు తన సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంగళవారం ఖమ్మం లోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. పలు మండలాలకు చెందిన 268మందికి రూ. 75.40 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి తదితరులతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ.. ఆరోగ్య భద్రతలో ముందుంటూ పేదలకు అండగా నిలుస్తోశీదని చెప్పారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన లబ్ధిదారులంతా.. ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుమ్మడిదల సర్వే నెంబర్ 109 రైతులకు వంద గజాల స్థలం ఇవ్వాల్సిందే

**అన్నారం రైతుల భూములు లాక్కుంటే ఉద్యమమే - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 7 :**
రైతు ప్రభుత్వం అంటూ ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. గుమ్మడిదల, అన్నారం రైతుల విషయంలో పక్షపాత వైఖరిని అవలంబిస్తూ.. వారి పాలిట ఆశనిపాతంగా మారుతోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సర్వే నంబర్ 109 లో గల 140 మంది రైతులకు సంబంధించిన 160 ఎకరాలను గత సంవత్సరం ౧+××జ కి ప్రభుత్వం కేటాయించింది. ఆ సమయంలో నష్టపరిహారంతో పాటు 100 గజాల ఇళ్ల స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, నేటి వరకు అమలుకావడం లేదంటూ మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులు మంగళవారం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూములు సేకరించే సమయంలో అప్పటి కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు భూములు కోల్పోయిన 140 మంది రైతులకు 100 గజాలు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిందేనని అన్నారు. ఇళ్ల స్థలాల కోసం 5 ఎకరాలు సైతం ప్రత్యేకంగా కేటాయించారని రైతులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ తో చర్చించి.. ప్రతి రైతుకి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా అన్నారం పరిధిలోని సర్వేనెంబర్ 261లో 117 మంది పేద రైతులకు సంబంధించిన 117 ఎకరాల అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించే నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, షేక్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీకి

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందనలు

**- ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అసోసియేషన్ సభ్యులు**

**- శాలువాలతో పరస్పర సత్కారాలు - అభివృద్ధి పనులకు కృతజ్ఞతలు తెలిపిన సభ్యులు**



**ఉప్పల్, ఏప్రిల్ 07(మీడియా టుడే ప్రతినిధి):**
హెచ్ఎంటీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన పాలకమండలి సభ్యులు మంగళవారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించగా, ఎమ్మెల్యే కూడా నూతన కమిటీ సభ్యులందరికీ శాలువాలతో సత్కారం చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, హెచ్ఎంటీ నగర్ చెరువు సుందరీకరణకు రూ.30 కోట్లతో ప్రత్యేక చొరవ తీసుకోవడంతో పాటు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.1.10 కోట్లు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బి. బుచ్చయ్య, ఉపాధ్యక్షుడు ఆర్. యాదగిరి రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. రామ కోటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కె. శ్రీకాంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. సమ్రాట్, ఖజాంచి జి. రామరావు, కార్యవర్గ సభ్యులు వి. బాల్ రెడ్డి, పి. నరసింహ రెడ్డి, బి.హెచ్. నారాయణ బాబు, ఎండీ యూసుఫ్, సతీష్ కులకర్ణి మరియు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ విజయవంతం

జనగామ మీడియా టుడే ఏప్రిల్ 07:
జనగామ డీసీసీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబ పిలుపుమేరకు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణక్క ఆదేశాల మేరకు, అలాగే జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి సూచనలతో, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మంగళగిరి సుగుణ , రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఐ. వెంకట సుబ్బమ్మ మాట్లాడారు. వారు మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర అధ్యక్షురాలు స్వర్ణక్క బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ప్రతి రివ్యూ మీటింగ్‌కు అధిక సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జనగామలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలను గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని



సూచించారు. రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని, గ్రామ మరియు బూత్ స్థాయి కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ వంగాల కళ్యాణి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్ని బేగం, జిల్లా సెక్రటరీ పద్మ, బ్లాక్ అధ్యక్షురాలు జక్కుల అనిత, టౌన్ అధ్యక్షురాలు ఇఫ్తార్ శ్రీలత, మండల అధ్యక్షులు మాలతి రెడ్డి, భాగ్యలక్ష్మి, వార్డు అధ్యక్షులు నవనీత, లక్ష్మి, కోమలత, రజియా, జోయల్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు చేసిన రేపాక జామ మస్జీద్ మౌల్వి సాబ్



**ఇల్లంతకుంట మండలం , రిపోర్టర్ : మీడియా టుడే, ఏప్రిల్ 07**
వేసవి కాలం వచ్చింది అంటే చాలు విపరీతంగా ఎండలు ముక్యంగా ప్రతి ఇంట్లో చల్లటి నీరు లేకుంటే ఈ వేసవి కాలంలో ఉండడం చాలా కష్టం గా మారుతుంది అందులో భాగంగా ఎండాకాలం లో పట్టణాలకు గ్రామాలకు వెలుతే ముందుగా దప్పిక వేయడం జరుగుతుంది అందుకే బాట సారులకు గ్రామాల్లో ఉన్న వారి కోసం ఒక మంచి సహాయం చెయ్యాలనే ఉద్దేశ్యం తో చాలా గ్రామాల్లో చలివెంద్రాలు ఏర్పాటు చేసి నీటీ దప్పిక తీర్చడం జరుగుతుంది ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని రేపాక గ్రామానికి చెందిన జామ మస్జీద్ గుడికి పూజారి అయినా ముంషాద్ హైమద్ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా బాటసారులకు ప్రతి ఒక్కరికి మంచినీరు త్రాగించాలనే మంచి ఉద్దేశ్యం తో మంగళవారం రోజు రేపాక గ్రామ బస్ స్టాప్ ఆవరణలో చలివెంద్రాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నాకు ఇంతమంచి అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు మా ముస్లిం కులస్థులకు ధన్యవాదములు తెలిపారు ఒక మంచి పని చేయడానికి కులం మతాలు అడ్డురావని ఇప్పటికె గత సంవత్సరము కూడా గ్రామం లో చలివేంద్రం ఏర్పాటు చేసినానని అప్పటి లాగే నాకు మీ అందరి సపోర్ట్ ఉండాలని కోరుకుంటూ అందరికి ధన్యవాదలు అని అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ముత్తంగి దగ్గర పట్టుపడ్డ గోవులను గోశాలకే తరలించాలి

**గోరక్ష , బజరంగ్ దళ్ నాయకుల డిమాండ్**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 7**
పటాన్ చెరు పరిధిలోని మొత్తాన్ని ఔటర్ రింగ్ రోడ్ వద్ద గోవులను తరలిస్తున్న కంటైనర్ ను గోరక్ష , బజరంగ్ నాయకులు సోమవారం రాత్రి పట్టుకున్నారు. గోవులను గోశాల తరలించేందుకు నాయకులు సిద్ధమయ్యారు. పోలీసులు గోవులను కూకట్ పల్లి పశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా తెలంగాణ గోరక్ష ప్రముఖ్ సుభాష్ చందర్, బజరంగ్ దళ్ స్టేట్ కన్వీనర్ శ్రీకాంత్, అమీన్ పూర్ బిజెపి మండల



అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ రాత్రి సమయంలో అక్రమంగా తరలిస్తున్న గోవులను వెంటనే దగ్గర లో ఉన్న గోశాలకు పంపాలని డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి కమిషనర్, జిహెచ్ఎంసి డైరెక్టర్ చక్రపాణికి వినీత పత్రం ఇచ్చామన్నారు. గోశాలకు గోవులను పంపిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రముఖ్ రాము, బజరంగ్ దళ్ మెదక్ విభాగ్ కన్వీనర్ మనోజ్ , పరమేశ్, సందీప్, సాయి తేజ, దీపక్, నాయుడు, సున్నీ, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సేకరించాలి - కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ఏపీఎంలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, బుక్ కీపర్లకు ఐడీఓసీలో శిక్షణ




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 07**

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుపై ఏపీఎంలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, బుక్ కీపర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ ఇవ్వగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యం క్వింటాలుకు రూ.2,389, కామన్ రకానికి క్వింటాలుకు రూ.2,369 గా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని వివరించారు. ఐకేపీ ఆద్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేయనున్న 136 కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు వేయించాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. తూకం వేసే యంత్రాలు, తేమ శాతం చూపే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగ్స్ సరిపడా సమకూర్చుకోవాలని ఆదేశించారు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు ఇతర వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. సంబంధిత ఏఈఓ ధృవీకరించిన తరువాత కొనుగోలు చేయాలని, కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వద్ద రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, అధికారుల ఫోన్ నంబర్లు అందుబాటు లో ఉండాలని తెలిపారు. హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ డీఎం నర్సింహారెడ్డి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఏపీఎంలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలి

### జిల్లావ్యాప్తంగా పలువురి అధికారులకు వినతి పత్రాలు

**కొత్తగూడెం :ఏప్రిల్ 7 (మీడియా టుడే )**

భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులు ఏకకాలంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి నాయి బ్రాహ్మణులు 500 / 82 గుర్తింపు సేవా సంఘమైన నాయి బ్రాహ్మణులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ అధికారులకు జిల్లా ఆర్డీవో కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సమస్యలపై వినతి పత్రాన్ని పలువురు సంఘ నాయకులు ,వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు జిల్లా కన్వీనర్ మాదాసు సత్యనారాయణ వంశీ జిల్లా ఉపాధ్యక్షుడు కొంగర శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు సహాయ కార్యదర్శి కేటి వెంకటేశ్వర్లు, భద్రాచలం టౌన్ కార్యదర్శి సోమనపల్లి నాగేశ్వరరావు, తదితరులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాయి బ్రాహ్మణులకు వారి వృత్తిని చేసుకునే పేటెంట్ హక్కు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం అందజేయాలని, ఈ సందర్భంగా పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులకు జిల్లా వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ప్రభుత్వమే వారికి నాయి బ్రాహ్మణ సంఘం పేరిట భవనంని ఏర్పాటు చేసి నాయి బ్రాహ్మణులకు అందించాలని ప్రభుత్వ స్థలాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ కాంప్లెక్స్ ,తదితర ప్రాంతాల్లో తక్కువ ధరకు నాయి బ్రాహ్మణులు షాపులు పెట్టుకోవడానికి అవకాశం కల్పించాలని ఈఎస్ఐ హాస్పిటల్ సదుపాయం కల్పించాలని 55



సంవత్సరాలు దాటిన నాయి బ్రాహ్మణులకు పింఛన్ అందించాలని బ్యాంకుల ద్వారా సబ్సిడీ లోన్స్ ఇప్పించాలని అధునాతన సెలూన్లకు ప్రభుత్వం సహకరించాలని అలాగే కొంతమంది నాయి బ్రాహ్మణుల దుకాణాలకు ఇంకా ఉచిత కరెంటు అందలేదని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్పొరేట్ షాపులతో నాయి బ్రాహ్మణ మంగలి వృత్తి కనుమరుగైపోయే ప్రమాదం ఉందని ఈ వృత్తి ఇతరులు సైతం చేపట్టడం ద్వారా నాయి బ్రాహ్మణ కులానికి తీరని అన్యాయం జరిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా పలువురు నాయకులు ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు పత్రికా ముఖంగా వినతి పత్రాన్ని అందజేసారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టండి

### రేషన్ షాపులె కేంద్రాలుగా అక్రమ దందా -మూడు నెలల బియ్యం అక్రమార్కులకు పండగ

**కొత్తగూడెం: ఏప్రిల్ 4 (మీడియా టుడే)**



ఆగని రేషన్ బియ్యం అక్రమార్కుల పేదవారికి చెందాల్సిన బియ్యం పక్కదారి పట్టడంతో అక్రమార్కులకు కాసుల వర్షం కురుస్తుంది కార్పొరేషన్ పరిధిలో నే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా రేషన్ బియ్యం బ్లాక్ దందాను అరికట్టాలని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్ ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ అన్నారు నిరుపేదలకు ఇస్తున్న బియ్యాన్ని కొనుగోలు చేసే బ్లాక్ మార్కెట్ కి తరలించి తిరిగి పేదలకు అధిక ధరలకు అమ్మే ప్రక్రియకు అడ్డుకట్ట వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రేషన్ షాపులో మకాం వేసి మరి సైతం ఈ బ్లాక్ దందాకు పలువురు పాల్పడుతున్నారని అధికారులు వారిపై నిగా పెట్టి వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రేషన్ బియ్యం తరలిస్తూ ఉన్న మిల్లర్లకు ఇచ్చి వాటిని సన్నబియంగా మార్చే ప్రక్రియ కొనసాగుతుందని ఇది మూడు పూలు ఆరుకాయల్లాగా నిత్యం కొనసాగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా అలా పాల్పడే వారికి సహకరించే వారికి అధికారులు తగిన బుద్ధి చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పేదలు సైతం రేషన్ షాప్ బియ్యం అమ్మకానికి పెట్టవద్దని అలా చేయడం వల్ల తిరిగి వాటిని సన్నబియంగా మార్చి మీకే అధిక ధరలకు బియ్యం దందా దారులు అమ్ముతున్నారని ప్రజలు వీటిపై అవగాహనతో చైతన్యంతో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో భారీ అవగాహన ర్యాలీ

### ఆరోగ్యకర జీవనశైలి అలవరచుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పిలుపు

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07,మీడియా టుడే.**




ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారదా దేవి ఎంజీఎం నర్సింగ్ కాలేజీ వద్ద జెండా ఊపి ఆరోగ్య అవగాహన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఎంజీఎం రెండో గేట్ నుంచి ఎంజీఎం సర్కిల్ వరకు భారీ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, సిబ్బంది, అధికారులు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సందేశాలతో ఆకట్టుకున్నారు. తదనంతరం వరంగల్ ఐఎంఏ సమావేశ మందిరంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా “విజ్ఞానానికి అండగా నిలుద్దాం -- ఆరోగ్యం కోసం కలిసి పని చేద్దాం” అనే అంశంపై మాట్లాడిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, మానవ జీవితం అమూల్యమైందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన జీవనానికి మానసిక ప్రశాంతత, శారీరక శ్రమ, సమతుల్య ఆహారం, సమయపాలన ఎంతో అవసరమని సూచించారు.ప్రస్తుతం పెరుగుతున్న అనేక వ్యాధులకు ప్రధాన కారణం జీవనశైలిలో సరైన మార్పులు లేకపోవడమేనని ఆమె తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత, క్రమబద్ధమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం వంటి అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న సేవలు ప్రజలకు పూర్తిగా చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తే ప్రజల్లో ఆరోగ్యంపై సానుకూల దృక్పథం పెరుగుతుందని తెలిపారు. ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మరింత విస్తరించాలని, ప్రజలు ఆరోగ్యకర అలవాట్లు అలవరచుకుంటే అనేక వ్యాధులను నివారించవచ్చని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు వైవి గణేష్, సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామ్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంజీఎం మరియు రీజనల్ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్లు, డిప్యూటీ డీఎంహెచ్‌వో, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఎంజీఎం నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

### ఇన్చార్జ్ హెడ్మాస్టర్ కట్టా శ్రీనివాస్




**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 7 )**

గ్రామంలోని బడిఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంచార్జ్ హెడ్మాస్టర్ కట్టా శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మండలంలోని రామచంద్రపురం మల్లయ్య గూడెం గ్రామాలలో పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జయశంకర్ సార్ బడిబాట నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం 21 రకాల వస్తువులతో కూడిన స్కూల్ బ్యాగ్, షూస్, టెక్స్ట్ బుక్స్, నోట్‌బుక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజనం, గుడ్డు, రాగిజావతో పాటు ఉదయం అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన అందుతున్నందున ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి సుధీర్, ఉపాధ్యాయులు దంతగాని నగేష్ నిమ్మల శీను తదితరులు పాల్గొన్నారు

# బావులకి చెరువులకుఈతకు వెళ్లడం ప్రమాదకరం

### సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చలికంటి నరేష్

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 7 )**



హెచ్చరిక: ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు!ఎండల తీవ్రత పెరగడంతో చాలామంది ఉపశమనం కోసం స్థానిక చెరువులు, బావులు మరియు కాలువలలో ఈతకు వెళ్తుంటారు. అయితే, నీటి లోతుపై అవగాహన లేకపోవడం మరియు నాచు పేరుకుపోయి ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్నపిల్లలు మరియు యువతకు లోతు తెలియని చోట: చెరువులు, బావుల్లో నీటి లోతు అన్నిచోట్లా ఒకేలా ఉండదు. తెలియని చోట దిగడం ప్రాణాపాయం.నాచు మరియు బురద: బావుల్లో నాచు వల్ల కాళ్లు జారిపోయే అవకాశం ఉంది, అలాగే చెరువుల్లోని బురదలో కూరుకుపోయే ప్రమాదం ఉంది.పిల్లలపై నిఘా: తల్లిదండ్రులు తమ పిల్లలు ఒంటరిగా నీటి వనరుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలి.వినోదం కోసం వెళ్ళి విషాదాన్ని కొనితెచ్చుకోవద్దు. ఈత నేర్చుకోవాలనుకునే వారు నిపుణుల పర్యవేక్షణలో మాత్రమే సురక్షితమైన ప్రదేశాల్లో శిక్షణ పొందాలి.సురక్షితంగా ఉండండి – ప్రాణాలను కాపాడుకోండి! గరిడేపల్లి ఎస్ ఐ చనికంటి నరేష్.

# కామాక్షి ఆలయాన్ని సందర్శించిన విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్

**మందమర్రి/ మీడియా టుడే ఏప్రిల్ 7 ,2026:**



తెలంగాణ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి సోమవారం రాత్రి మందమర్రి పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కామాక్షి ఆలయాన్నీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు సాదర స్వాగతం పలికారు. ఆలయ పూజారులు ఆలయ ప్రసస్తిని ఆమెకు వివరించారు. అనంతరం ఆమె చేత ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం మహిళా పూజారులు శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని పూలు పళ్ళు సారే అందజేసి ఆశీర్వదించారు. వీరి వెంట ప్రభుత్వ ఉపాధ్యాయురాలు బండ శాంకరి ఉన్నారు

# న్యాయవాదుల సహకారంతో కేసుల సత్వర పరిష్కారాలు

### కరీంనగర్ జిల్లా జడ్జి ఎస్ శివకుమార్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 07 :**

న్యాయ వాదులు, న్యాయ మూర్తుల మధ్య సమన్వయంతో ముందుకు వెళతామని, న్యాయ వాదుల సహకారంతో కేసుల సత్వర పరిష్కారానికి తమ వంతు కృషి ఉంటుందని,దీనికి న్యాయవాదులు తమ వంతు సహకారాన్ని అందించాలని జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో న్యాయమూర్తులతో అసోసియేషన్ నూతన కార్యవర్గం పరిచయ కార్యక్రమాన్ని మంగళవారం కరీంనగర్ జిల్లా కోర్టు అసోసియేషన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా జడ్జి తో పాటు ఇతర న్యాయమూర్తులకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు వారి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ న్యాయమూర్తులు న్యాయవాదులకు తమ సహకారాన్ని అందించాలని, న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి తో పాటు ఇతర న్యాయమూర్తులు అసోసియేషన్ నూతన కార్యవర్గాని కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు,అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103